మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237


| రంగారెడ్డి | ఆదివారం | 05-10-2025 | సంపుటి : 14 | సంచిక :119 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 05-10-2025 | Volume :14 | Issue:119 | Pages:8 | Cost : 3 |


**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


## అమిత్‌షా కీలక వ్యాఖ్యలు..



**ఢిల్లీ: అక్టోబర్ 04 (నమస్తే హైదరాబాద్)** మావోయిస్టులపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తామని మరోసారి పేర్కొన్నారు. మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదు.. మావోయిస్టులతో మాట్లాడటానికి ఏమీ లేదు.. ఆయుధాలు వదిలేసి లొంగిపోతామంటే స్వాగతిస్తాం.. లొంగిపోయిన వారందరికీ పునరావసం కల్పిస్తాం..అంటూ స్పష్టంచేశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా శనివారం చత్తీస్‌గఢ్‌లో సుడిగాలి పర్యటన చేశారు. బస్తర్‌లో దసరా దర్బార్‌కు హాజరయ్యారు. ఆదివాసీలతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. బస్తర్ అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకొచ్చిందన్నారు. మావోయిస్టులు ఆయుధాలు విడిచి లొంగిపోతే పునరావాసం కల్పిస్తామన్నారు అమిత్‌షా .మావోయిస్టులు ఆయుధాలు వదిలి లొంగిపోయేలా ఆదివాసీ నేతలు ఒత్తిడి తేవాలన్నారు అమిత్‌షా. మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదన్నారు. ఏవిషయంపై చర్చలు కావాలంటున్నారో చెప్పాలన్నారు. మార్చి 31, 2026 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. ప్రభుత్వంతో చర్చల విషయంలో మావోయిస్టుల అగ్రనేతల మధ్య విభేదాలు నెలకొన్న సమయంలో అమిత్‌షా ప్రకటనకు ప్రాధాన్యత సంతరించుకంఉది.

మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరవదని.. ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు అమిత్‌షా.

2లో

# స్థానిక సంస్థల ఎన్నికలపై మరో ట్విస్ట్



**హైదరాబాద్, అక్టోబర్ 04 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించి అమలు చేయడాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, దీనివల్ల మొత్తం రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించుతాయని అభ్యంతరం వ్యక్తం చేస్తూ వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. గతంలో సుప్రీంకోర్టు స్పష్టంగా ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని పిటిషన్‌లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ 50 శాతం మించకూడదు అని సుప్రీంకోర్టు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పుకు ఇది విరుద్ధమని వాదించారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఎల్లుండి విచారించనుంది.మరో వైపు బీసీ రిజర్వేషన్లపై మాధవరెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు ఈ నెల 8వ తేదీన తిరిగి విచారణ జరపనుంది. ఎన్నికల కోసం షెడ్యూల్ రిలీజ్ అయిన నేపథ్యంలో ఓ వైపు హైకోర్టులో మరో వైపు సుప్రీంకోర్టుకు ఈ అంశం చేరడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. దీంతో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ ఇచ్చిన జీవో నంబర్? 9 విషయంలో హైకోర్టు, సుప్రీంకోర్టులు ఏం చెప్పబోతున్నాయి? జీవో అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తాయా లేక బ్రేకులు వేస్తాయా అనేది ఉత్కంఠగా మారింది. ఇప్పటికే హైకోర్టులో కేసు విచారణపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశావహులు ఉత్కంఠతో ఉండగా తాజాగా సుప్రీంకోర్టులో పిటిషన్?తో పరిస్థితి మరింత ఉత్కంఠగా మారింది. జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల్లో 42 శాతం బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం.. దీన్ని సవాల్ చేస్తూ పలువురు కోర్టును ఆశ్రయించడంపై ఉత్కంఠ నెలకొంది. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీ చేసిన తీర్మానం గవర్నర్ దగ్గరే పెండింగ్‌లో ఉండగా, ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ లోపు ప్రభుత్వమే జీవో ఇవ్వాల్సిన అవసరం ఏమిటని కోర్టు ప్రశ్నించింది. ఎన్నికలకు పది రోజులు ఆగాలని ఆదేశించింది. ఈ అంశంపై తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసింది. దీంతో రిజర్వేషన్ల అమలుపై సస్పెన్స్ కొనసాగుతోంది. కోర్టులో కేసు ఉండగానే రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండు విడుతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, మూడు విడుతల్లో సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసింది. 50 శాతం కోటా క్యాప్ ఎత్తేయడాన్ని సవాల్ చేస్తూ న్యాయస్థానాల్లో పిటిషన్‌లు దాఖలు చేయడంతో.. ఈ అంశంపై న్యాయస్థానాలు ఏం చెబుతాయి..? ఎన్నికలు జరుగుతాయా.? లేదా.? అనే ఉత్కంఠ నెలకొంది.

## స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ ఫోకస్..
## అభ్యర్థుల ఎంపికపై కసరత్తు..

**హైదరాబాద్, అక్టోబర్ 04 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీలు తమతమ కార్యాచరణను రూపొందించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఈనెల 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుండగా.. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టింది. ఈనెల 5లోగా ప్రతీ స్థానానికి ముగ్గురు పేర్లను ఇవ్వాలని రాష్ట్ర బీజపీ అధ్యక్షుడు రాంచందర్ రావు.. పార్టీ నాయకులను ఆదేశించారు. జట్పీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత రాష్ట్ర కమిటీకే ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత



జిల్లా పార్టీ కోర్ కమిటీలకు అప్పగించనున్నారు.అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కూడా సమయం దగ్గర పడుతుండటంతో.. అభ్యర్థి ఎంపికపై బీజేపీ కసరత్తు చేస్తోంది. దీని కోసం త్రి మెన్ కమిటీని బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లో అభిప్రాయ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కమిటీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ధర్మరావు, మాజీ ఎంపీ రాములు, అడ్వకేట్ కోమల ఆంజనేయులుకు చోటు దక్కింది. ఈనెల 9వ తేదీన స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి.

## పార్టీ ఫిరాయింపు కేసు.
## ఎమ్మెల్యేల క్రాస్ ఎగ్జామినేషన్..

**హైదరాబాద్, అక్టోబర్ 04 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో విచారణలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ (శనివారం) చేపట్టిన విచారణ ముగిసింది. విచారణలో భాగంగా పిటిషనర్ల తరఫున అడ్వకేట్లు.. ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎదుట ఎమ్మెల్యేలు తమ వాదనలు వినిపించారు. ఇవాళ ఉదయం నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది. ఈనెల 1వ తేదీన జగరగాల్సిన విచారణ వాయిదా పడటంతో.. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు నేడు విచారణకు హాజరయ్యారు.బీఆర్ఎస్‌లో




గెలిచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యలో సుప్రీకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గడువు విధించింది. ఈ మేరకు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు.అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది ఎమ్మెల్యేలు తాము పార్టీ మారలేదంటూ వివరణ ఇచ్చారు.

2లో

## టెక్సాస్‌లో కాల్పుల కలకలం..
## తెలుగు వ్యక్తి మృతి

**హైదరాబాద్, అక్టోబర్ 04 (నమస్తే హైదరాబాద్)** అమెరికాలో దారుణం చోటుచేసుకుంది. డల్లాస్‌లో జరిగిన కాల్పుల్లో 27 ఏళ్ల తెలుగు యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. గురువారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ డెంటల్ సర్జరీలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశాడు. ఉన్నత చదువుల కోసం 2023లో

2లో



## ఆర్టీసీ ప్రయాణికులకు షాక్..

**హైదరాబాద్, అక్టోబర్ 04 (నమస్తే హైదరాబాద్)** టీజీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు షాక్ ఇచ్చింది. సిటీ బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో ఛార్జీలు పెంచుతున్నట్లు పేర్కొంది.సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ-ఆర్డినరీ, ఈ-ఎక్స్‌ప్రెస్, మెట్రో డీలక్స్, ఈ-మెట్రో, ఏసీ సర్వీసుల్లో ఛార్జీల పెంచుతున్నట్లు చెప్పింది. మొదటి మూడు స్టేజిలకు రూ.5, 4వ స్టేజి నుంచి రూ.10 అదనపు ఛార్జీల వసూలు చేయనున్నట్లు సమాచారం. మెట్రో డీలక్స్, ఈ-మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5,




రెండో స్టేజీ నుంచి రూ.10 అదనపు ఛార్జీలు వసూలు చేయనుంది. అయితే.. పెరిగిన ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి రానున్నాయి.తాజాగా ఛార్జీల

2లో

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్...

**ఢిల్లీ అక్టోబర్ 04 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల అంశం రోజుకో మలుపు తీసుకుంటుంది. ఇప్పుడు తాజాగా రిజర్వేషన్ల అంశం సుప్రీకోర్టుకు చేరింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్

2లో



# అమిత్‌షా కీలక వ్యాఖ్యలు..

లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు.మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని అమిత్‌షా ప్రశ్నించారు. బస్తర్ లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు.

మార్చి 31, 2026 తర్వాత ఇటువంటి గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అమిత్‌షా స్పష్టం చేశారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని.. భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.

# పార్టీ ఫిరాయింపు కేసు..

# ఎమ్మెల్యేల క్రాస్ ఎగ్జామినేషన్..

ఫిర్యాదుదారులు వారు పార్టీ మారని వారికి వ్యతిరేకంగా ఆధారాలు సమర్పించారు. దీనిలో భాగంగా పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. ఈ మేరకు ఇవాళ ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలు విచారణకు హాజరయ్యారు. కాగా, ఎమ్మెల్యేల విచారణలు ముగిసిన అనంతరం స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారు అనేది చర్చనీయాంశంగా మారింది.

# టెక్సాస్‌లో కాల్పుల కలకలం..

# తెలుగు వ్యక్తి మృతి

అమెరికా వెళ్లాడు. ఆరు నెలల క్రితం మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు.ఉద్యోగం కోసం ఎదురుచూస్తూ ఉన్నాడు. ఓ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పార్ట్‌టైమ్ చేస్తున్నాడు. గురువారం రాత్రి అతడు డ్యూటీలో ఉండగా ఊహించని దారుణం జరిగింది. ఓ వ్యక్తి అకస్మాత్తుగా చంద్రశేఖర్‌పై కాల్పులకు తెగబడ్డాడు. బుల్లెట్ గాయాల కారణంగా చంద్రశేఖర్ చనిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చంద్రశేఖర్ మరణం గురించి తెలిసి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ బిడ్డ మృతదేహాన్ని ఇండియాకు తీసుకువచ్చేందుకు సాయం చేయాలని మృతుడి తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరారు.చంద్రశేఖర్ మరణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో శనివారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'అమెరికాలో దుండగుల కాల్పుల్లో ఎల్బీ నగర్‌కు చెందిన విద్యార్థి పోలే చంద్రశేఖర్ మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను కలిగించింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చంద్రశేఖర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉ ంటుంది. భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకువచ్చేందుకు అన్ని విధాలా సహకారం అందిస్తాం' అని తెలిపారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు షాక్..

పెంపుపై టీజీఎస్ఆర్టీసీ స్పందించింది. ఆర్థిక భారాన్ని మోయలేకపోతున్నామని తేల్చి చెప్పింది. సిటీ బస్సుల్లో మెరుగైన వసతులు కల్పించాలంటే ఛార్జీలు పెంచక తప్పట్లేదు అని వివరించింది. పెరిగిన ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటించింది. సిటీ బస్సుల్లో పెరిగిన ఛార్జీలపై నగరవాసులు సహకరించాలని టీజీఎస్ఆర్టీసీ విజ్ఞప్తి చేసింది.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్...

దాఖలు అయ్యింది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ వేశారు.50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ పిటిషన్‌లో చెప్పుకొచ్చారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరాదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గోపాల్ రెడ్డి వేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగనున్నట్లు సమాచారం.తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్లను ఎత్తివేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత వీటిని గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. అయితే ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు.రిజర్వేషన్ల బిల్లుపై ఇప్పటివరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. తమ వద్దనే పెండింగ్‌లోనే ఉన్నాయని ఇటీవల రాజ్ భవన్ వర్గాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీ బిల్లుపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం తెలంగాణ సర్కార్ కు షాక్ అనే చెప్పవచ్చు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఏ తీర్పు ఇస్తోందో.. అనే దానిపై ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# ఎంఎస్సీ ఆగికల్చర్ ర్యాంకర్ కు సన్మానం

**నమస్తే హైదరాబాద్ :** గత నెల సెప్టెంబర్ 15వ తారీఖు విడుదల చేసిన అగ్రికల్చర్ ఎంఎస్సీ ఎంట్రన్స్ ట్రస్టులో లో జాతీయ స్థాయిలో 104వ, ఓబీసీ కేటగిరీలో 49వ ర్యాంకు సాధించిన తమ్మర గ్రామస్తురాలు దేవరశెట్టి లక్ష్మీ - లక్ష్మి నారాయణ దంపతుల కుమార్తె యమున ను సత్కరించిన బిజేపి పార్టీ నాయకులు. ఈ కార్యక్రమాన్ని ఉ ద్దేశించి బిజేపి రాష్ట్ర నాయకులు కనగాల వెంకట రామయ్య మాట్లాడుతూ, విద్యార్థి యొక్క తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మంచి ర్యాంక్ సాధించిన యమునను అభినందిస్తూ భవిష్యత్ లో తాను చేసేటటువంటి పరిశోధనల ద్వారా పర్యావరణాన్ని రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలివోలు చిట్టిబాబు, దేవరశెట్టి సత్యనారాయణ, బొల్లు కోటేశ్వర రావు, సజ్జ వెంకటేశ్వరరావు, కనగాల పుల్లారావు, సామా రవీందర్ రెడ్డి, కోటయ్య చౌదరి , యలగందుల నరసింహ రావు, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కరుదు కట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు







**దేవరుప్పుల, సెప్టెంబర్ 04(నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన పాలకుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వడ్లకొండ తార , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి, వడ్లకొండ ప్రశాంత్, తిరుపెల్లి కొండల్ రెడ్డి, ఎడ్ల శీను , సింగరాజుపల్లి గ్రామానికి చెందిన ఓయూ జేఏసీ ఉద్యమకారుడు ఇప్ప పృథ్వీ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుందర్ రాంరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లో చేరారు బిఆర్ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాజీ మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏండ్లుగా పనిచేసి వారి పదవులకు రాజీనామా చేసి ఇంత పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చినందుకు చాలా సంతోషకరమన్నారు. ఇప్ప పృథ్వీ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తే నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులను చూడకుండా అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారనీ అన్నారు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల పక్షాన కొట్లాడి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తెస్తామని అన్నారు, కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ , జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, పిఎసిఎస్ చైర్మన్ లింగల రమేష్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్ సింగ్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శ్రీ శ్రీ రామ రక్ష ప్రజా ప్రభుత్వంలో ప్రజారోగ్యానికి పెద్దపీట



**కూకట్పల్లి ( నమస్తే హైదరాబాద్):** ప్రజాస్వామ్యంలో ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందని బలమైన సమాజ నిర్మాణానికి దోహద పడుతుందన్న ఉద్దేశ్యంతో రెండు దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ రాష్ట్రంలో కోట్లాది మంది పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్షగా నిలుస్తుంది.

కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ లోని సాయి నగర్ ప్రాంతానికి చెందిన పాలడుగు వెంకటకృష్ణా గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలుసుకుని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు

కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకురాగా వారు వెంటనే వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని తక్షణమే స్పందించి సదరు వ్యక్తికి ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ?8,80,000.00 విలువ గల చెక్కును బండి రమేష్ వారి స్వగృహానికి స్థానిక నాయకులు కార్యకర్తలతో చేరుకుని వారికి ఆ చెక్కును అందించారు.

ఈ మహత్తరమైన సహాయం గురించి పథకం గురించి తెలుసుకున్న బాలానగర్ డివిజన్ టిడిపి పార్టీ అధ్యక్షులు చందు స్వయంగా ఈ కార్యక్రమానికి హాజరై ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరియూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న చర్యలును కొనియాడారు. అలాగే ఇలాంటి మంచి కార్యక్రమాలు పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అన్ని పార్టీల నాయకులు అండగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి టిడిపి నాయకుడు చిలుకూరి చందు, వినాయక నగర్ నగర్ అధ్యక్షుడు సిద్ధు, లక్ష్మణ్ , పుష్ప రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, యుగేందర్ రెడ్డి, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, శ్రీనివాస్ గౌడ్ , మధు, రామ్మోహన్రావు ,భరత్, నరేందర్, మహేందర్, రేణుక, సాయి భారతి స్థానిక నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 22 నెలల పాలనలో ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదు

## ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం ఇవ్వవలసిన హామీలు ఏమైనాయి

## కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులు పంపిణీ చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు






**దేవరుప్పుల , సెప్టెంబర్ 04 ( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో హామీలిచ్చి ఒకటి కూడా నెరవేర్చలేదని అన్నారు. ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం ఇవ్వవలసిన కాంగ్రెస్ బాకీ కార్డు 22 నెలల పాలనలో రైతు భరోసా నాలుగు ఎకరాలు రైతుకు కౌలు రైతుకు ఇంతవరకు ఇవ్వలేదు. వరి పంటకు 500 బోనస్ ప్రతి ఎకరానికి ఎందుకు ఇవ్వలేదు, రైతు కూలీలకు ఉపాధి హామీ సంవత్సరానికి 12000 వేలు హామీ ఇచ్చి ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదు, నిరుద్యోగులకు కూడా మోసం చేశారు, విద్య భరోసా కార్డు విద్యార్థులకు కూడా మోసం చేశారు, ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 అది కూడా మోసం చేశారు, మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఎందుకు ఇవ్వలేదు, వృద్ధులకు బీడీ కార్మికులకు పెన్షన్ కూడా ఇంతవరకు ఇవ్వలేదు, దివ్యాంగులకు పెన్షన్ కూడా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, ఆడపిల్లలకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ తులం బంగారం బాకీ ఎందుకు ఇవ్వలేదు, విద్యార్థినులకు స్కూటీ ఇస్తానని చెప్పి మోసం చేశారు, కాంగ్రెస్ పార్టీ ఇన్ని మోసాలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగనీకి వస్తారు, మీరు ఎలక్షన్లో చెప్పిన 6 గ్యారెంటీలు ఇస్తానని చెప్పి ఎందుకు ఇవ్వలేదని నిలదీసి అడగాలని ప్రజలకు పిలుపునిచ్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మోతె బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్.**

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండలంలోని కాంగెస్, బీజేపీ పార్టీల నాయకులను బిఆర్ఎస్ లోకి కండువ కప్పి ఆహ్వానించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్. స్థానిక సంస్థల ఎన్నికలపై దిశ నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు.




## మూసీ నది పరివాహక ప్రజలకు అలర్ట్.. ముందే అప్రమత్తమైన అధికారులు



**నమస్తే హైదరాబాద్ :** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి.. హైదరాబాద్ సహా దాదాపు అన్ని జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది.. దాదాపు అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పింది.. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అయితే.. వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయడంతో హైదరాబాద్ అధికారులు, జలమండలి అధికారులు అలర్ట్ అయ్యారు. ఉస్మాన్‌సాగర్ 4 గేట్లు, హిమాయత్‌సాగర్ 1 గేట్ ద్వారా ముందస్తుగా నీటిని విడుదల చేశారు. ఇటీవల హైదరాబాద్ మూసీ పరివాహక ప్రాంతాల్లో భారీగా వరదలు రావడంతో .. ముందస్తు జాగ్రత్తగా జంట జలాశయాలకు చేరుతున్న నీటిని జలమండలి బయటకు వదిలారు. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి జంట జలాశయాలను అధికారులతో కలిసి సందర్శించారుజంట జలాశయాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయడంతో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి.. రెవెన్యూ, సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఉస్మాన్‌సాగర్(గండిపేట):ఉస్మాన్‌సాగర్(గండిపేట) రిజర్వాయర్‌కు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు చేరుతుండటంతో గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. 4 గేట్లను 2 ఫీట్ల మేర ఎత్తి 920 క్యూసెక్కులు నీటిని మూసిలోకి వదులుతున్నారు. ప్రస్తుతం ఉస్మాన్‌సాగర్‌కు 100 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది.హిమాయత్‌సాగర్: హిమాయత్‌సాగర్ జలాశయానికి భారీగా వరదనీరు చేరుతోంది. ఇప్పటికే రిజర్వాయర్ పూర్తిస్థాయి సామర్థ్యానికి చేరువలో నీరు ఉండటంతో 1 గేట్ ను 3 ఫీట్ల మేర ఎత్తి 1017 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

## దసరా పండుగ సందర్భంగా పూజలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 25వ డివిజన్ లోని శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ మరియు మేడిపల్లి హనుమాన్ దేవాలయం యందు ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారం 11వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి దర్శించుకున్నారు

అనంతరం విజయదశమి దసరా పండుగ సందర్భంగా శమిపూజ కార్యక్రమంలో పాల్గొని అలైబలై కార్యక్రమం నిర్వహించారు.

ఆనంతరం అన్న వితరణ కార్యక్రమం ప్రారంభించారు.

ఈ పూజ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్ చారీ, కార్యదర్శి హరిందర్ యాదవ్,ఉత్సవ కమిటీ సభ్యులు ప్రభాకర్ చారి, లక్ష్మి, సరస్వతి, భానుప్రకాష్, నాగిరెడ్డి మరియు కమిటీ సభ్యులు,25వ డివిజన్ కాలనీ ల అధ్యక్షకార్యదర్శులు, మహిళలు, పెద్దలు,అందరూ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## బండారి నర్సమ్మ మృతదేహానికి నివాళు లర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన బండారి నరసమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు , బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మృతిచెందిన నరసమ్మ ఇంటి దగ్గరికి వెళ్లి ఆమె మృదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాశ బోయిన నాగేష్, కాశ బోయిన మల్లేష్, మాజీ కో ఆప్షన్ నెంబర్ మదర్ పాషా, శ్రీనివాస్,కుమార్,మహేష్, కపిల్ రెడ్డి, కత్తుల సుధాకర్, భాష్పాక రాములు, అంజయ్య, తదితరులు, పాల్గొన్నారు,

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్పల్లి ( నమస్తే హైదరాబాద్):**ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గోవింద్ హొటల్ చౌరస్తా వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజి(యు జి డి) పైప్ లైన్ అకస్మాత్తుగా పగిలిపోవడం వలన వెంటనే చేపట్టిన పైప్ లైన్ పునరుద్ధరణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోవింద్ హొటల్ చౌరస్తా వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజి(యు జి డి) పగిలిపోయిన విషయం తెలియగానే సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగినది అని, చాలా సంవత్సరాల క్రితం వేసిన పాత పైపులు అవడం వలన, వాటి జీవిత కాలం తగ్గడం వలన, అకస్మాత్తుగా పగిలిపోవడం జరుగుతుంది అని, ఇటువంటి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా అన్నిరకాల చర్యలు తీసుకుంటామని, ఇట్టి సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతామని అన్నారు. జలమండలి, జిహెచ్ఎంసి, ట్రాఫిక్ విభాగం అధికారులు సమన్వయం చేసుకొని యు జి డి పైప్ లైన్ పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టి, పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.



## మాజీ మంత్రి దామోదర్ రెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించిన ప్రముఖులు.

### శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్.









**నమస్తే హైదరాబాద్ :** దివంగత మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలు శనివారం సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని దామోదర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి.మంత్రులు,ప్రముఖులు నాయకులు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున తరలి వచ్చి దివంగత నేతకు ఘన నివాళులర్పించారు. ప్రజల కడసారి సందర్శనార్థం రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహాన్ని తుంగతుర్తి లోని వారి వ్యవసాయ క్షేత్రం లో ఉంచారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, వృద్ధులు,వికలాంగుల సంక్షేమ శాఖ, ఇన్చార్జి మంత్రివర్యులు అడ్లురు లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లు దివంగత నేత దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డిని, కుటుంబ సభ్యులను ఓదార్చారు.రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఎంపీ రఘు వీర్ రెడ్డి,ఎమ్మెల్యేలు మందుల సామేలు, ఉత్తమ్ పద్మావతి రెడ్డి,జగదీశ్ రెడ్డి, బి లక్ష్మారెడ్డి , అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం, యశస్విని రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అగ్రికల్చర్ కమిషన్ మెంబర్లు రాంరెడ్డి గోపాల్ రెడ్డి,చెవిటి వెంకన్న యాదవ్, మాజీ ఎంపీ హనుమంతరావు,మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్,ఇతర ప్రముఖులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళు లర్పించారు. తమ దివంగత నేత ను చివరి చూపు చూసేందుకు ప్రజలు, అభిమానులు తండోపతండాలుగా వచ్చి నివాళులు అర్పించారు. అనంతరం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.నివాళులు అర్పించిన వారిలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్ పి కే నరసింహ, ఆర్డీఓ వేణుమాధవ్ తదితరులు ఉన్నారు.

## ప్రజా వైద్య సేవలో 108 సిబ్బంది ముందంజ-జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్



**ధర్మసాగర్, సెప్టెంబర్ 04( నమస్తే హైదరాబాద్):**ధర్మసాగర్ మండల కేంద్రంలో పనిచేసే 108,102 అంబులెన్స్ వాహనాలను తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ ఆపత్కాలంలో స్పందించే 108 సిబ్బంది కాల్ రాగానే 30 సెకండ్లలో బయలుదేరి సీనుకు చేరుకొని క్షతగాత్రులకు మెరుగైన ప్రాథమిక ప్రాథమిక చికిత్స చేసి దగ్గరలో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకెళ్లాలి అని సూచించారు.ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని చెప్పారు.అత్యాధునిక మెడికల్ పరికరాలు ఉపయోగించి మెరుగైన వైద్య సేవలు చేయాలని సూచించారు.ధర్మసాగర్ లో జనవరి నుండి ఇప్పటివరకు 1680 శత గాత్రులకు సేవలు చేసినందుకు జిల్లా మేనేజర్ అభినందించారు .ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ సోమేష్ పైలట్ (కొట్టే చిన్ని ) సుధాకర్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలు పెంచేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**నమస్తే హైదరాబాద్ :** ప్రభుత్వ ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలు పెంచేలా చూడాలని, ఈ విషయంలో గర్భిణీలకు సైతం అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం ఆయన అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా తనిఖీ చేశారు.ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.పి హెచ్ సి ద్వారా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవల గురించి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. తదుపరి రిజిస్టర్స్, రికార్డ్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీకాంత్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

# పార్టీ గెలుపే కార్యకర్తల గెలుపుగా పనిచేయాలి



**నమస్తే హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఎవరికి వచ్చినా పార్టీ గెలవడమే అనివార్యమని, పార్టీ గెలుపే కార్యకర్తల గెలుపుగా పనిచేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, గిరిజనశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాల యంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కోర్టు తీర్పు ఎలా ఉన్నా కార్యకర్తలంతా ఎన్నికలకు సన్నద్ధం కావాలని సూచించారు. మండలం లోని 15ఎంపీటీసీ స్థానాలకు పోటీచేసే ఆశా వాహులు పార్టీఅధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డిని కలిసి తమ వినతిపత్రాలు అందజేయాలని తెలి పారు. అదేవిధంగా ఒక్కస్థానం నుంచి ఎంతమంది పోటీలో ఉన్నా అభ్యర్థనలు స్వీకరించాలని పార్టీ అధ్యక్షుడికి సూచించారు. ప్రత్యర్థి పార్టీ నుంచి పోటీచేసే అభ్యర్థుల బలాబలాలను చూసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. టికెట్ ఎవరికి వచ్చినా కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేయాలని, టికెట్ రాని వారికి భవిష్యత్తులో నామినేటెడ్ పోస్టులతో సంతృప్తి పరిచే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పచ్చని చెట్టు లాంటిదని పార్టీలో వర్గాలు ఏర్పరచి కూర్చున్న చెట్టునే నరుక్కోవద్దని హెచ్చరించారు. అంతకు ముందు జువ్వాడి రత్నాకర్‌రావు 98వ, జయంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయనవెంట ఏఎంసీ చైర్మెన్ లావుడ్య రూప్లానాయక్, వైస్‌చైర్మెన్ అరిగె లింగయ్యా, మాజీఏఎంసీ చైర్మెన్ కొత్త నర్సింహులు, మాజీఏఎంసీ వైస్ చైర్మెన్ కాడె సూర్యనారాయణ, మాజీ పీఎస్ఎస్ చైర్మెన్ దేవి జనార్దన్, ధర్మపురి నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్, కొండగట్టు దేవస్థాన మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలవడం ఖాయం: మంత్రి ప్రభాకర్

**నమస్తే హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ గెలవడం ఖాయమని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్ఘాటించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎన్నికల మాదిరిగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ అధికార కాంగ్రెస్‌ని గెలిపించాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల మాదిరిగా తమ ప్రభుత్వం పని చేస్తోందని వ్యాఖ్యానించారు. ఇవాళ(శనివారం) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఎర్రగడ్డ డివిజన్‌లో రూ.2.16 లక్షలతో సీసీ రోడ్లకు, కమ్యూనిటీ హాల్‌కి శంకుస్థాపన చేశామని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. రూ.54 లక్షలతో మురుగు నీటి కాలువల పునరుద్ధరణకు శంకుస్థాపన చేశామని వెల్లడించారు. దీని పక్కన ఉన్న స్థలంలో ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రేపటి నుంచి పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. వాకింగ్ ట్రాక్, పిల్లల గేమ్స్ ఆడుకోవడానికి, తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్.హైదరాబాద్‌లో 60 వేలకు పైగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని గుర్తుచేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. కొంత మంది పిల్లలను తీసుకొచ్చి సానుభూతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓట్లు అడగాలని చూస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి మాత్రమే ప్రజలు



పట్టం కడతారని ఉద్ఘాటించారు. జూబ్లీహిల్స్‌ని అభివృద్ధి చేసే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్నారని నొక్కిచెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఇక్కడ కూడా డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# హైడ్రా దూకుడు.. భాగ్యనగరంలో మరోసారి కూల్చివేతలు




**నమస్తే హైదరాబాద్ :** భాగ్యనగరంలో హైడ్రా అధికారుల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇవాళ (శనివారం) కొండాపూర్ లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు హైడ్రా సిబ్బంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు మీడియాని పోలీసులు అనుమతించండం లేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను అడ్డుకుంటున్నారు పోలీసులు. కాగా.. కొండాపూర్‌లో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను తొలగించింది హైడ్రా. దాదాపు రూ.720 కోట్ల 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది హైడ్రా. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపంలోని సర్వే నంబర్ – 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారని హైడ్రా అధికారులు తెలిపారు. అయితే, గతంలో రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది రంగారెడ్డి కోర్టు. రంగారెడ్డి కోర్టు తీర్పును తెలంగాణ హైకోర్టులో సవాల్ చేసింది ప్రభుత్వం. ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది హైకోర్టు. 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తేల్చింది హైకోర్టు. హై కోర్టు తీర్పు మేరకు శనివారం ఆక్రమణల తొలగింపును చేపట్టామని హైడ్రా అధికారులు చెప్పుకొచ్చారు. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించామని హైడ్రా అధికారులు పేర్కొన్నారు.కాగా, హైదరాబాద్‌లో గత కొన్నేళ్లుగా అక్రమ నిర్మాణాలు భారీ స్థాయిలో వెలిశాయి. కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. యథేచ్ఛగా అక్రమార్కులు నిబంధనలని ఉల్లంఘిస్తున్నారు. అక్రమ నిర్మాణాలతో పలు ప్రాంతాలు వర్షాకాలంలో వరదలకు గురవుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వస్తోండటంతో చర్యలు చేపట్టారు.

# విజయ్‌కు చేరువయ్యేందుకు బీజేపీ పావులు.. సమీకరణలు మారనున్నాయా..



**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ: తమిళనాడులోని కరూర్‌లో టీవీకే చీఫ్ విజయ్ (%ఎఱయిుఎ%) నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట అనంతర నేపథ్యంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నట్టు కనిపిస్తోంది. విజయ్ పార్టీ టీవీకే (%ువఖ%)కు చేరువయ్యేంతకు బీజేపీ (%దీజీూ%) పావులు కదుపుతోందని విశ్వసనీయ వర్గాల సమాచారం. విజయ్‌కు ఉన్న విస్తృతమైన అభిమానుల ఫాలోయింగ్‌ను 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఉపయోగించుకునే ఆలోచనలో బీజేపీ ఉందని అంటున్నారు. ఇందులో భాగంగా విజయ్‌ను డీఎంకే అన్యాయంగా టార్గెట్ చేసినప్పటికీ అతను ఒంటరి అయినట్టు కాదని బీజేపీ సీనియర్ నేత ఒకరు టీవీకే నాయకత్వానికి సంకేతాలు పంపారని తెలుస్తోంది. డీఎంకేను అన్నిరకాలుగా కార్నర్ చేయాలని తాము కూడా కోరుకుంటున్నందున విజయ్‌ను సహనంతో ఉండాలని బీజేపీ సూచించినట్టు చెబుతున్నారు.కరూర్ తొక్కిసలాట సంక్షోభం అనంతరం విజయ్ భవిష్యత్ పొలిటికల్ ర్యాలీలపై అనిశ్చితి ఏర్పడింది. ఇది తన జీవితంలో ఎన్నడూ చూడని విషాదకర ఘటన అని, ఇది తనను ఎంతో బాధించిదనీ, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తనకు బాసటగా నిలిచిన రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఇటీవల విజయ్ ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు.సోలోగానే..

టీవీకే ఒంటరిగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని విజయ్ ఇటీవల ప్రకటించారు. అయితే ఇటీవల జరిగిన పరిణామాలతో ఆయన తన రాజకీయ వ్యూహాలలో మార్పులు చేసుకునే అవకాశాలున్నాయని అంటున్నారు. ఇక.. అధికార డీఎంకే ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని బీజేపీ బలంగా నమ్ముతోంది. ఈ నేపథ్యంలో టీవీకేను కూడా తమతో కలుపుకొని వెళ్లిన పక్షంలో వ్యతిరేక ఓట్లు చీలకుండా గంపగుత్తుగా ఎన్డీయే కూటమికే పడే అవకాశాలు ఉంటాయని విశ్వసిస్తోంది. సెప్టెంబర్ 27 తొక్కిసలాట ఘటన అనంతరం బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే బృందం కరూర్‌లో పర్యటించింది. 41 మంది మరణానికి దారితీసిన తొక్కిసలాటకు కేవలం టీవీకేనే తప్పుపట్టడం సరికాదని, ప్రభుత్వ నిర్వహణా లోపాలే ప్రధాన కారణమని బీజేపీ చెబుతోంది.

మరోవైపు తొక్కిసలాటకు తప్పంతా టీవీకేదేనని డీఎంకే చెబుతుండగా, ఇతర పార్టీలు ముఖ్యంగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు విజయ్ ప్రస్తావన పెద్దగా చేయకుండా.. ఎన్నికైన ప్రభుత్వంగా స్టాలిన్ సారథ్యంలోని డీఎంకే తన బాధ్యత నుంచి తప్పించుకోలేదంటూ విమర్శలు చేస్తున్నాయి. ఇదే సమయంలో అన్నాడీఎంకేతో పొత్తుకు ఎలాంటి అవాంతరం లేకుండా బీజేపీ ఆచితూచి అడుగులు వేస్తోంది. అన్నాడీఎంకే సంస్థాగతంగా బలంగా ఉందని, మంచి క్యాడర్ ఉందని బీజేపీ బలంగా నమ్ముతోంది. విజయ్‌కున్న అభిమానుల బలం తోడయితే దక్షిణాదిలో పట్టు సాధించాలనే ఎన్డీయే ఆశలకు బలం చేకురుతుందని కూడా విశ్వసిస్తోంది.

# ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు..

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ సిటీ: ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పన విషయంలో అన్ని విభాగాలూ సమన్వయంతో పనిచేయాలని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో ప్రధాన బస్ స్టేషన్లు ఎంజీబీఎస్, జేబీఎసలను నాగిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. బస్టాండ్లలో శుభ్రత, తాగునీటి సౌకర్యం, కుర్చీలు, మరుగుదొడ్లు, భద్రతా ఏర్పాటు అంశాలపై సమీక్షించారు. దూరప్రయాణాలు సాగించే ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన వాతవరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. బస్‌స్టేషన్ ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ బస్సుల చార్జింగ్ స్టేషన్లు, లాజిస్టిక్స్ (కార్గో) కౌంటర్లను పరిశీలించారు. జిల్లాలకు వెళ్లే సర్వీసుల్లో ఎక్కి వాటిలో శుభ్రత, సీటింగ్ సౌకర్యాలు, సాంకేతిక పరిస్థితులను సమీక్షించారు. ప్రయాణికులతో మాట్లాడి వారికి కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈడీలు మునిశేఖర్, వెంకన్న, ఖుస్రోషా ఖాన్, సీటీఎం కమర్షియల్ శ్రీధర్, రంగారెడ్డి ఆర్ఎం. శ్రీలతలు పాల్గొన్నారు.

3 నెలల్లో 275 బస్సులు

గ్రేటర్‌జోన్‌లో ఈ డిసెంబర్ నాటికి 3 బస్ డిపోలలో ఈవీ చార్జింగ్ స్టేషన్లు అందుబాటులోకి తెచ్చేలా ఆర్టీసీ ప్రణాళికలు రచించింది. మూడు, నాలుగు నెలల్లో విడతల వారీగా గ్రేటర్‌లో 275 ఎలక్ట్రిక్ బస్సులు రోడ్లపైకి తీసుకురానుంది. ఈమేరకు రాణిగంజ్, పటాన్‌చెరు, కూకట్‌పల్లి డిపోల్లో ఈవీ చార్జింగ్ స్టేషన్లు ప్రారంభించాలని



భావిస్తోంది. ఇప్పటికే కంటోన్మెంట్, మియాపూర్, హెచ్‌సీయూ, జేబీఎస్, ఎంజీబీఎస్, హయత్‌నగర్–2, బీహెచ్‌ఈఎల్ డిపోల్లో ఈవీ చార్జింగ్ స్టేషన్లు అందుబాటులోకి తెచ్చిన ఆర్టీసీ ఈ ఏడాది చివరి నాటికి మరో మూడు అందుబాటులోకి తెచ్చేదిశగా చర్యలు చేపడుతోంది.

# సోషల్ మీడియా ట్రోల్స్‌తో జన్‌నాయక్‌లు కాలేరు.. రాహుల్‌పై మోదీ విసుర్లు




**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ: బీహార్ విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఎన్డీయే ప్రభుత్వానికి దక్కుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆర్జేడీ–కాంగ్రెస్ హయాంలో విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. నైపుణ్యాలు, నూతన ఆవిష్కరణలతో దేశాన్ని ముందుకు నడిపించే యువశక్తిని సన్నద్ధం చేసేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చంతో ఉందన్నారు. సోషల్ మీడియా ట్రోల్స్‌తో ఎవరూ 'జన్‌నాయక్' కాలేరని, ప్రజల ప్రేమాభిమానాలు, గౌరవం చూరగొంటేనే అది సాధ్యమని పరోక్షంగా రాహుల్‌గాంధీపై విమర్శలు గుప్పించారు. రూ.62,000 కోట్ల విలువైన విద్యా ప్రాజెక్టులను ప్రధానమంత్రి బుధవారంనాడిక్కడ నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, బిహార్‌లో నేడు మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలను పునర్నిర్మిస్తూ, ఉన్నత విద్యా సంస్థలను విస్తరిస్తూ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందన్నారు. ఆర్జేడీ హయాంలో విద్యావకాశాలు లేక ప్రజలు వలసల బాట పట్టేవారని, లెక్కకు మిక్కిలిగా కుటుంబాలు తమ పిల్లలను చదువుల కోసం, పనుల కోసం ఇతర రాష్ట్రాలకు పంపేవారని చెప్పారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఓబీసీల ఆరాధ్యదైవం జననాయక్ కర్పూరి ఠాకూర్ వారసత్వాన్ని ఆపాదించుకునేందుకు కొందరు నేతలు ప్రయత్నిస్తున్నారని, సోషల్ మీడియా ట్రోల్స్‌తో ఎవరూ జన్‌నాయక్‌లు కాలేరని, ప్రజల మనస్సులో స్థిరమైన ముద్ర వేసుకున్న నేతలకే ఆ పేరు చెల్లుతుందని అన్నారు. గత ఏడాది కర్పూరి ఠాకూర్‌కు తమ ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో గౌరవించుకుందని, సామాజిక న్యాయం, విద్య ద్వారా సాధికారతకు పాటుపడిన కర్పూరి ఠాకూర్ పేరు చిరస్థాయిగా నిలిపేందుకు బిహార్‌లో జన్ నాయక్ కర్పూర్ ఠాకూర్ స్కిల్ యూనివర్శిటీని ప్రారంభించామని చెప్పారు. ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం–సేతు పథకాన్ని ప్రధాని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్య, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందని చెప్పారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 1,000 ప్రభుత్వ ఐటీఐలను అప్‌గ్రేడ్ చేస్తారు. బిహార్‌లో 'ముఖ్యమంత్రి నిశ్చయ్ స్వయం సహాయతా భట్ట యోజన'ను కూడా ప్రధాని ప్రారంభించారు. ఈ పథకం కింద సుమారు 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు ఉచిత స్కిల్ ట్రైనింగ్‌తో పాటు రెండేళ్ల పాటు రూ.1,000 చొప్పున అలవెన్స్ ఇస్తారు. రీడిజైన్డ్ బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను కూడా ప్రధాని ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ పథకం కింద విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసం కోసం రూ.4 లక్షల వరకూ వడ్డీలేని విద్యా రుణాలు ఇస్తారు.

# భీమిలిలో విషాదం.. గన్ మిస్‌ఫైర్ అయి సెక్యూరిటీ గార్డు మృతి..

**నంద్యాల జిల్లాలో తీవ్ర విషాదం వెలుగు చూసింది. పండగకు వచ్చి తిరిగి వెళ్లిన తెల్లారే జూనియర్ డాక్టర్ ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాలు కోల్పోయింది. ఇంటి నుంచి వెళ్లిన మరుసటి రోజే కూతురి మరణవార్త విన్న తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోధించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.**

**నమస్తే హైదరాబాద్ :**విశాఖపట్నం జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గన్ మిస్‌ఫైర్ అయిన ఘటనలో ఓ సెక్యూరిటీ గార్డు మృత్యువాతపడ్డాడు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. గుంటూరు జిల్లా బాపట్లకు చెందిన బాజీ షేక్ వైజాగ్‌లోని భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్నాడు. స్థానికంగా సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. శనివారం ఇంట్లో గన్ మిస్‌ఫైర్ అయి చనిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.బాజీ షేక్ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. గన్‌ను సీజ్ చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇక, ఈ గన్ మిస్‌ఫైర్ ఘటన విశాఖలో సంచలనం రేపుతోంది. కాగా, గన్ మిస్‌ఫైర్ ఘటనల్లో కానిస్టేబుళ్లు తరచుగా ప్రాణాలు కోల్పోతున్నారు. గత ఏడాది నవంబర్ నెలలో గుంటూరుకు చెందిన శ్రీనివాస్ అనే ఏఆర్ కానిస్టేబుల్ గన్ మిస్‌ఫైర్ అయి ప్రాణాలు కోల్పోయాడు. 2023, ఆగస్టు నెలలో పాతబస్తీకి చెందిన భూపతి శ్రీకాంత్ అనే హెడ్ కానిస్టేబుల్ గన్ మిస్‌ఫైర్ అయి చనిపోయాడు.



# దామన్న ఆశయ సాధనకు కృషి

**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు విస్మరించ లేనివి.**

**రాజకీయాలలో,ప్రజా జీవితంలో ఆయనకు ప్రత్యేక స్థానం.**

**ఆటుపోట్లను అధిగమించి కాంగ్రెస్ పార్టీ జెండాను రెప రెప లాడించిన ఘనత ఆయనది.**

**ఆస్తులు కర్పూరంలా కరిగి పోయినా క్యాడర్ ను లీడర్ ను పార్టీనీ కాపడుకున్న నాయకుడు**

**1994 ప్రాంతంలో ఆయన తనకు అందించిన చేయూత ఎప్పటికీ మరువలేను**

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**





**నమస్తే హైదరాబాద్ :** దివంగత కాంగ్రెస్ నేత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆశయ సాధనకు అవిరళ కృషి చేస్తానని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.
ఇటీవల మరణించిన దివంగత నేత ఆర్. దామోదర్ రెడ్డి అంత్యక్రియల నిమిత్తం ఆయన శనివారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి చేరుకున్నారు. దివంగత నేత దామన్న పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి విస్మరించలేనిదని ఆయన కొనియాడారు. అన్ని రకాల ఆటుపోట్లను అధిగమించి కాంగ్రెస్ జెండాను రెప రెప లాడించిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. వ్యాపారదృక్పథంతో రాజకీయాలు నెరుపుతున్న ఈ రోజుల్లో పార్టీని పార్టీ యంత్రాంగాన్ని కాపాడుకునేందుకు సొంత ఆస్తులను కర్పూరంలా కరిగించుకున్న మహానేత దామోదర్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు.
రాజకీయాలతో పాటు ప్రజాజీవితంలో ఆయనది ప్రత్యేక స్థానమన్నారు.
తాను తొలిసారి 1994 ప్రాంతంలో శాసనసభ్యుడిగా ఓటమి చవి చూసినప్పుడు ఆనాటి తెలుగుదేశం, సిపిఎం వామపక్షాలు కోదాడ నియోజకవర్గం లో హింసాత్మక సంఘటనలతో పెట్రేగి పోతున్న తరుణంలో దివంగత దామోదర్ రెడ్డి అందించిన చేయూతను ఎప్పటికీ మరచి పోలేమన్నారు. అటువంటి మహానేత మననుండి నిష్క్రమించడం జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. దివంగత నేత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూనే ఆయన ఆశయాలు ముందుకు తీసుకు పోయేందుకు సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు, లోకసభ సభ్యులు పార్టీ యంత్రాంగంతో కలసి పనిచేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

# కొండాపురం ప్రాథమిక పాఠశాల సబర్నేట్ అకస్మిక మృతి



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని కొండాపురం ప్రాథమిక పాఠశాల ఆఫీస్ సబార్డినేట్ పిల్లుట్ల వెంకన్న గారి మృతికి సంతాపం తెలియజేస్తున్న మండల విద్యాధికారి ఎం. గురవయ్య ఈ సందర్భంగా అంతిమ సంస్కారాల ఖర్చులకు డబ్బులు అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సురగని లింగయ్య పాఠశాల ఉపాధ్యాయులు,ఓరుగంటి నాగేశ్వరరావు ఎంఆర్సి సిబ్బంది విజయనిర్మల తేజ, లాలు వారి మృతికి శ్రద్ధాంజలి ఘటించారు.

# దేశవ్యాప్తంగా 47 స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు.. పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ



**నమస్తే హైదరాబాద్ :** భారత ప్రధానమంత్రి మోదీ రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత-కేంద్రీకృత కార్యక్రమాలను ఆవిష్కరించారు. ప్రధానమంత్రి రూ. 60,000 కోట్ల పెట్టుబడితో కేంద్ర ప్రాయోజిత పథకం అయిన %ూవీ-ూజుుఖ% అడ్వాన్స్‌డ్ ఐటీఐల ద్వారా ప్రధానమంత్రి నైపుణ్యం, ఉపాధి పరివర్తనను ప్రారంభించారు. ఈ పథకం కింద, దేశవ్యాప్తంగా 1,000 ప్రభుత్వ ఐటీఐలను 200 హబ్ ఐటీఐలు, 800 స్పోక్ ఐటీఐలతో కూడిన హబ్-అండ్-స్పోక్ మోడల్‌గా అప్‌గ్రేడ్ చేస్తారు. ప్రతి హబ్ సగటున నాలుగు స్పోక్‌లకు అనుసంధానించి, అధునాతన మౌలిక సదుపాయాలు, ఆధునిక ట్రేడ్‌లు, డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్‌లు, ఇంక్యుబేటర్ సౌకర్యాలతో కూడిన క్లస్టర్‌లను ఏర్పాటు చేస్తారు.ప్రధాన మంత్రి మోదీ బీహార్‌లో ముఖ్యమంత్రి నిశ్చయ్ స్వయం సహాయ భత్య పథకాన్ని కూడా ప్రారంభించారు. దీని కింద ఐదు లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రెండేళ్లపాటు నెలకు రూ. 1,000 భత్యం అందించడం జరుగుతుంది. పరిశ్రమ ఆధారిత కోర్సులు, వృత్తి విద్యను ప్రోత్సహించడానికి బీహార్‌లోని జన్ నాయక్ కర్పురి ఠాకూర్ నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ప్రధాన మంత్రి ప్రారంభించారు. బీహార్‌లోని నాలుగు విశ్వవిద్యాలయాలలో కొత్త విద్య, పరిశోధన సౌకర్యాలకు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. బీహార్‌లో %చీ×ు% పాట్నా కొత్త క్యాంపస్‌ను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు.యువత కోసం వివిధ పథకాలను ప్రారంభిస్తూ, ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, గత పదేళ్లలో తమ ప్రభుత్వం 4000 ఐటీఐలను ఆధునీకరించిందని ప్రధాని మోదీ తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్‌పై యువత ఫోకస్ పెట్టాలన్నారు. యువతకు ఎంతో శక్తి ఉందని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జీఎస్టీ సంస్కరణల లాభాలు కూడా బిహార్ యువతకే ఎక్కువగా అందుతున్నాయన్నారు. "గత రెండు దశాబ్దాలలో, బీహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతను ఉపాధితో అనుసంధానించింది. బీహార్ యువతకు దాదాపు 10 లక్షల శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వబడ్డాయి" అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు.

# అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు...

**అమ్మవారి శోభా యాత్ర.....**

**మహిళలచే దాండియా, మహారాష్ట్ర బృందం చే డోల్ వాయిద్యం....బాణసంచా కాలుస్తూ పెద్ద ఎత్తున ఊరేగింపు..**



**నమస్తే హైదరాబాద్ :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత పది రోజులుగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరిగింది అని దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం చివరి రోజు అంగరంగ వైభవంగా అమ్మవారి శోభా యాత్ర ఊరేగింపు మెళ తాలతో మహిళల దాండియా కోలటలతో, యువకుల ఆటపాటలతో, బాణసంచా కాలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి కుంభం, ఖడ్గలు, అనంతరం అమ్మవారి వద్ద ఏర్పాటు చేసిన లడ్డూను వేలం పాట నిర్వహించారు. 82 116 రుపయలకు ఇప్పుపాడు బాలస్వామి దక్కించుకున్నారు అయిన దెవలయం చైర్మన్, ఉత్సవ కమిటీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అమ్మవారిని 10 రోజులపాటు వివిధ రూపాల్లో అలంకరించి అమ్మవారిని చీరలను వేలం పాట నిర్వహించారు ఈ వేలం పాటలో ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటి పడి చీరలను దక్కించుకున్నారు వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రధాన కూడళ్ల ద్వారా శోభా యాత్ర ఊరేగింపు కొనసాగింది. నరసింహ స్వామి , హిరణ్య కశిపుడు పాత్రలు అందరినీ ఆకట్టుకుంది.సాయంత్రం ఎలకల్ రోడ్డు లోని శ్రీనివాస్ రికార్డు గ్రేటర్ ఇండస్ట్రీలో అమ్మవారి అబృవత స్నానం తో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా దాతలను బహుమతులతో శాలువా కప్పి ఘనంగా సన్మానించిడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్, ఉత్సవ కమిటీ సలహాదారులు వాస శేఖర్ తదితరులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాలకు మోక్షం

**నమస్తే హైదరాబాద్ :** సాగునీటి వినియోగదారుల సంఘాలు త్వరలో ఏర్పాటు కానున్నాయి. చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల నిర్వ హణ బాధ్యతను ప్రభుత్వం అప్పగించేందుకు సన్నాహాలు చేస్తోంది. స్థానిక సమరం పూర్తయ్యాక సాగునీటి సంఘాలపై దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకొని కన్వీనర్లుగా నీటిపారుదల శాఖ అధికారులను నియమిస్తామని ఇటీవల నీటిపారు దల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వాటి కింద లస్కర్లు పని చేస్తారని తెలిపారు. జిల్లా లో 100ఎకరాలకు పైగా ఉన్న చెరువులు 147, 100ఎకరాల లోపు 416చెరువులు ఉన్నా యి.

– ఉమ్మడి రాష్ట్రంలో.. నీటి వనరుల నిర్వహణలో వారిని భాగస్వాము లను చేయాలన్న ఉద్దేశంతో ఉమ్మడి రాష్ట్రంలో 1997లో తొలిసారి సాగునీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేశారు. నీటిపారుదల శాఖ అధీనంలోని చెరువులు, ప్రాజెక్టులకు సంఘాలు ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. నీటా వనరులను స్థానిక రైతులే నిర్వహించుకునే లక్ష్యం తో అప్పట్లో ప్రభుత్వం తీసుకొచ్చింది. జలాశయాల పరిధిలో సాగునీటి వినియోగదారుల సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలు ఏర్పాటు చేసింది. ఆయకట్టు రైతులు సంఘాలకు సభ్యులు అందులో నుంచి అధ్యక్షులను ఎన్నుకొని కన్వీనర్‌లుగా అధికారులు ఉండి సంఘాలు ఏర్పా టు చేశారు. సంఘాలకు నేరుగా నిధులు విడుదల చేయడంతో కాలువలకు అవసరమైన మరమ్మతు లు, నిర్వహణ పనులు చూసేవి. సంఘాలకు మూడేళ్ల కాలపరిమితి విధించారు. ఆలస్యంగా రెండోసారి 2004లో ఎన్నికలు నిర్వహించారు. ఆ తర్వాత 2010లో ఎన్నికలు జరగాల్సి ఉండగా, అప్పట్లో తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం జరుగు తుండడంతో పాత సంఘాలనే కొనసాగించారు. తెలంగాణ ఏర్పాటయ్యాక అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీటి సంఘాలను పట్టించుకోకపో వడం మూలంగా ఎన్నికలు జరగలేదు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం వీటి ఏర్పాటుపై మళ్లీ దృష్టి సారించేందుకు చర్యలు తీసుకుంటోంది.–

కోల్పోయిన ఉనికి.. ప్రభుత్వం పట్టించుకున్నంత కాలం చురుగ్గా పని చేసిన సాగునీటి



సంఘాలు తర్వాత ఉనికి కోల్పోయాయి. పంట కాల్వల మరమ్మత్తులు, నీటిపారుదల రైతులకు సమస్యగా మారింది. ప్రభుత్వ నిధులతో నిర్వహించే పనుల్లో రైతుల భాగస్వామ్యం, పర్యవేక్షణ లేకపోవడంతో అధి కారులు తూతూ మంత్రంగా కానిచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంఘాల ఏర్పాటు ఉపయోగంగా ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. కాగా ఉమ్మడి రాష్ట్ర హయాంలో ఏర్పాటు చేసిన సాగునీటి సంఘాలు ఉన్నప్పుడు కాలువలు, చెరువు కట్టలు, తూముల సమస్యలు, మరమ్మ తులు సంఘం సభ్యులే చేసేవారు. భారీ వర్షాలు కురిసినప్పుడు జలవనరులకు నష్టం కలగకుండా సంఘాలు బాధ్యతగా పని చేశాయి. పంట కాలు వలకు క్రమపద్ధతిలో సాగు నీరందించేవారు. దీంతో చెరువులు, ప్రాజెక్టుల ఆయకట్టు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేది.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు




**నమస్తే హైదరాబాద్ :** నియోజకవర్గంలోని పలువురు బీఆర్ఎస్ నా యకులు పార్టీని వీడి శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉప్పు నుంతల మండల పరిధిలోని గువ్వలోనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రఘు, మాజీ డిప్యూటీ సర్పంచ్ రేవల్లి వెంకటయ్యతో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అన్నివిధాలా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజా పాలనను చూసి పలువురు పార్టీలోకి వచ్చారని తెలిపారు. అత్యధిక స్థానాల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి ఉరుములతో భారీ వర్షాలు.. బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ

**నమస్తే హైదరాబాద్ :** దక్షిణ అంతర కర్ణాటక నుంచి కొమోరిన్ ప్రాంతం వరకు తమిళనాడు అంతరభాగంగా సగటుసముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. తమిళనాడు తీరం వెంబడి నైరుతి బంగాళాఖాతంలో సగటుసముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉన్నది. ఆంధ్రప్రదేశ్ యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో వాయువ్య నైరుతి గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఇలా ఉన్నాయి.ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ %ు% యానాం:-ఈరోజు:-తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.రేపు, ఎల్లుండి:-
తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన గాలులు గంటకు 30- 40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

7లో



# చిన్నారులకు..మందులు వద్దు!

**దగ్గు, జలుబు సిరప్‌ల వల్ల నష్టాలు ఎక్కువే**

**రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో 11 మంది మృతి**

**పిల్లలకు మందులు వద్దని కేంద్రం ఆదేశం**

**పెద్దల మందులు వాడేసినా ప్రమాదమే**



**నమస్తే హైదరాబాద్ :** :పిల్లలు ఒక్కసారి దగ్గినా, కొద్దిగా ముక్కు కారినా వెంటనే మందు వేసేయాల్సిందే. నెలా, రెండు నెలల వయసైనా ఇదే పద్ధతి. ఇది చాలా ప్రమాదమని వైద్యులు చెప్పినా వినిపించుకోని వాళ్లు చాలామంది ఉన్నారు. పసివాళ్లకు కాస్త నలత చేసిందంటే ఇంట్లో కలత మొదలవుతుంది. వాళ్లు నోరు తెరిచి చెప్పలేరు. పిల్లలకు జలుబు, దగ్గు, జ్వరం వంటి ఇన్ఫెక్షన్లు ఎలా వస్తాయో అలానే తగ్గిపోతాయని వైద్య నిపుణులు చెప్పే సత్యం. కానీ శరీరం సర్దుబాటు చేసుకునే సమయం ఇవ్వడమే ఇక్కడ కీలకాంశం. వాస్తవానికి కాఫ్ సిరప్‌లు పనిచేయడానికే నాలుగు రోజుల సమయం పడుతుందట. వాటికంటే ఆవిరి పడితే చాలావరకూ వేగంగా కోలుకుంటారని పిల్లల వైద్యులు చెబుతున్నారు. మధ్యప్రదేశ్‌లోని చిన్నారుల మరణం ప్రస్తుతం దేశాన్ని కుదిపేస్తోంది. రెండేళ్లలోపు పిల్లలకు దగ్గు, జలుబు మందులు వాడొద్దని కేంద్ర ప్రభుత్వం తాజాగా ఆదేశించింది. ఈ నేపథ్యంలో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

వాతావరణంలో వచ్చే మార్పుల కారణంగా రోగాలు వస్తుం డడం సర్వసాధారణం. ఐదేళ్ల లోపు పిల్లలకు దగ్గు, జలుబు మందులు వాడాల్సిన అవసరం ఉండదు. వైరల్ ఇన్ఫెక్షన్లు కావ డంతో మందులతో పెద్దగా ఫలితం ఉండదు. కానీ కొందరు డాక్టర్లు ఏవేవో కాంబినేషన్లతో కూడిన మందులు రాసేస్తారు. చాలామంది మందుల షాపు నుంచి కొనుక్కొని వాడేస్తుంటారు. ఇటీవలకాలంలో చిన్నారుల్లో మందుల వినియోగం గణనీయం గా పెరిగింది. మూడేళ్ల కిందటితో పోల్చుకుంటే చిన్నారుల మం దుల విక్రయాలు దాదాపు 75 శాతం పెరిగినట్టు రికార్డులు చెబుతున్నాయి. ఇది ప్రమాదకర స్థితిని సూచిస్తోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఇటీవల పెద్దలు తాగే దగ్గు సిరప్‌ను చిన్నారులకు పట్టగా 11 మంది చనిపోయారు. జైపూర్‌కు చెందిన కేసన్స్ అనే సంస్థ తయారుచేసిన సిరప్ వల్ల ఈ మరణాలు సంభవించినట్టు గుర్తించారు. ఈ సిరప్‌లు నాణ్యతా లోపంతో ఉండడంతోపాటు చిన్నారులకు, పెద్దలకు ఒకే విధమైన సిరప్‌లను మార్కెట్‌లో ఉంచడంతో ప్రాణాపాయం ఏర్పడిందని పరీక్షల్లో తేలింది. ఈ నేపథ్యంలో కేంద్రం సూచనల మేరకు వైద్య–ఆరోగ్య శాఖ, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అప్రమత్తమయ్యాయి.

దగ్గు వస్తే ఇలా చేసి చూడండి..

ఒండేళ్లలోపు వయసున్న చిన్నారుల్లో జలుబు, దగ్గు వచ్చినా మందులు ఇవ్వడం కానీ, సూచించడం కానీ చేయవద్దని కేంద్రం ఇటీవల రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీచేసింది. ఎలాంటి మందులు వాడకుండానే దగ్గు తగ్గిపోయే అవకాశాలే అధికంగా ఉంటాయని కేంద్రం తెలిపింది. పిల్లలకు దగ్గు, జలుబు, జ్వరం వంటివి సోకితే తగిన విశ్రాంతి ఇవ్వాలి. శరీరంలో సహజంగా ఉండే వ్యాధి నిరోధక శక్తి ఇన్ఫెక్షన్‌పై దండెత్తి తరిమి కొట్టే సమయం ఇవ్వాలి. గోరు వెచ్చని ద్రవాలను వైద్యుడి సలహాతో పట్టించవచ్చు. 12 నెలల కంటే ఎక్కువ వయసు పిల్లలకు నిద్ర సమయానికి ఓ అర గంట ముందు కొద్దిగా తేనె కలిపిన గోరువెచ్చని నీళ్లు పట్టించడం వల్ల దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. మూడు రోజులు చూసిన తరువాత చిన్నారుల్లో వచ్చే దగ్గు, రొంప తదితర వ్యాధులకు వైద్యులను సంప్రదిం చాలి. వెంటనే అవసరం ఉండదు.

ఇలా వాడొద్దు..

చిన్నారుల్లో జ్వరం, దగ్గు, జలుబు, విరేచనాలు, వాంతులు ఎక్కువగా వస్తుంటాయి. ప్రతి నెలా చిన్నారులను వైద్యులు వద్దకు తీసుకెళితే వారి ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా మందులు మార్పు చేస్తారు. అలా చేయకుండా ఒకే రకమైన మందులను రెండు, మూడేళ్ల వరకు వినియోగిస్తున్నారు. డ్రాప్స్ స్థానంలో పిడియాట్రిక్ సిరప్‌లు, అవి అందుబాటులో లేకుంటే పెద్దల సిరప్‌లు వినియోగించే వారు అధికం.లేకుంటే మెడికల్ షాపులు, ఆర్ఎంపీల వద్దకు వెళ్లి వారు సూచించిన మందులను వాడేస్తున్నారు. ఇప్పుడు ఇదే ప్రమాదకరంగా మారింది. దగ్గు, రొంప, జ్వరం వచ్చినప్పుడు ఆరేళ్లలోపు చిన్నారులకు పెద్దల మందులను డోస్ తగ్గించి వాడితే సరిపోతుందనే భావన సరికాదు. చిన్నారులు, పెద్దలు ఎవరైనా సరే వైద్యులు సూచించిన మోతాదులోనే మందులను వినియోగించాలి.

ఈ మందులు వాడితే ప్రమాదమే..!

జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్లకు డీకంజెస్టెంట్లు, యాంటీ హిస్టామైన్, డెక్స్ట్రామెథార్ఫన్ కాంబినేషన్ల మందులను డాక్టర్లు సిఫారసు చేస్తుం టారు. వాటివల్ల దారుణమైన ప్రతికూలతలు ఉన్నాయి. అవి నేరుగా మెదడుపై ప్రభావం చూపడంతో పిల్లలు మూర్ఛకు గురవుతారు. మగతగా ఉంటారు. గుండె కొట్టుకొనే వేగం పెరిగి మరణానికి దారి తీస్తుంది. మల విసర్జితానికి ఇబ్బంది కలుగుతుంది. పిల్లలు చిరాకు, ఆందోళనగా ఉండి నీరసించి పోతారు. డెక్స్ట్రామెథార్ఫన్, గఫెనీసిన్ వల్ల ఎక్కువగా అలా జరుగుతుంది. కానీ మనం రోగం పెరుగుతున్నా తగ్గు తోందని అనుకొని ఆ మందులనే బలవంతంగా పట్టించేస్తాం.

సెల్ఫ్ మెడికేషన్ ప్రమాదకరం..

చిన్నారులతోపాటు పెద్దల్లో సెల్ఫ్ మెడికేషన్ ప్రమాదకరం. ఒకసారి డాక్టరు సూచించిన మందులను నిర్ణీత వ్య వధి దాటిన తర్వాత తరచూ వాడడం వల్ల దుష్ప్రభావం చూపే అవకాశాలు అధికం. వైద్యులు ఏదైనా మందును సూచించినప్పుడు మోతాదు ప్రకారం వాడాలి. చిన్నారుల సిరప్‌లు, డ్రాప్స్‌ను తెరిచిన తర్వాత 21 రోజుల్లోగా వాడాలి. ఆ తర్వాత వా డితే ఇబ్బందికరమే. వైద్యుల సలహా లేకుండా మందులు వాడడం వల్ల చిన్నారుల్లో మెటబాలిజం దెబ్బతినే ప్రమాదముంది. చిన్నారులకు ఏ ఇబ్బంది ఉన్నా వైద్యులను సంప్రదించాలి.

– డాక్టర్ విజయశేఖర్, చంటి పిల్లల వైద్య నిపుణుడు, ప్రభుత్వాసుపత్రి కాకినాడ

మూడు రోజులు చూడాలి

దగ్గు, జలుబు వంటి ఇన్ఫెక్ష న్లు వస్తే తక్షణమే మందు లు అవసరం లేదు. కాచి చల్లార్చి గోరు వెచ్చగా తేనె నీళ్లు (ఏడాది దాటాక), తేనె లవంగం నీళ్లు, ఆవిరి పట్ట డం వంటివి చేయవచ్చు. మూడ్రోజుల తర్వాత కూడా దగ్గు వస్తుంటే డాక్టరును సంప్రదించాలి. అవసరం అనుకుంటే వారి పర్యవేక్షణలోనే తగు మోతాదులో మందులు వాడాలి. డెక్స్ ట్రామెథార్ఫన్ నాలుగేళ్లలోపు పిల్లలకు వాడ కూడదు. మందుల వినియోగంలో జాగ్రత్తగా ఉండాలి. లేదంటే ప్రాణాలకే ప్రమాదం.

– కొండా ఉమా శివరామకృష్ణ, చిన్న పిల్లల వైద్య నిపుణుడు, రాజమండ్రి

# ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం

**తప్పనిసరిగా బీమా చేయించుకోండి**

**ట్రాఫిక్ రూల్స్ పాటించండి**

**హోంమంత్రి అనిత**



**నమస్తే హైదరాబాద్ :** ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ఈ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. నగరంలోని మెసానిక్ టెంపుల్లో 'ఆటో డ్రైవర్ల సేవలో' భాగంగా శనివారం ఆటో డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సాయాన్ని అందజేసే కార్యక్రమాన్ని హోంమంత్రి అనిత ప్రారంభించారు. తొలుత జడ్పీ అతిథి గృహం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఎమ్మెల్యే పూసపాటి అదితిగజపతిరాజుతో కలిసి ఆటోలో ప్రయాణించారు. స్వయంగా ఆటో నడిపి డ్రైవర్లను ఉత్తేజపరిచారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, జిల్లాలో 15,417 మంది డ్రైవర్లకు గాను రూ.23 కోట్ల 21 లక్షలను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. ఖాకీ షర్ట్ ధరిస్తే హుందాగా, గౌరవప్రదంగా, కర్తవ్య నిష్టతో ఉన్నట్లు ఉంటుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో గత ప్రభుత్వ హయాంలో రోడ్లు చాలా అధ్వానంగా ఉండేవని, తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే గుంతలమయమైన రోడ్లకు మరమ్మతులు చేశామని, దీంతో ఆటో డ్రైవర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులువుగా తిరుగుతున్నారన్నారు. ఇదే సమయంలో జాగ్రత్తలు కూడా తీసుకోవాలని, రోడ్లపై వెళ్లేటప్పుడు ఒకరిద్దరు ప్రయాణికుల కోసం అకస్మాత్తుగా ఆటోలు ఆపుతుంటారని, దీనివల్ల వెనుక వచ్చే వాహనాలు కంట్రోల్ తప్పి ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. ఈవిషయాన్ని ఆటో డ్రైవర్లు గుర్తించాలని సూచించారు. ఆటోలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ఆ బీమానే కుటుంబాలకు జీవనాధారంగా ఉంటుందన్నారు. విధుల్లో అధికారుల సూచనలు పాటించాలని, ట్రాఫిక్ రూల్స్‌ను అనుసరించాలని చెప్పారు. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మాట్లాడుతూ, పైడిమాంబ పండుగ సమయంలో ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సాయం అందించిందని, పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆమె కోరారు. తూర్పుకాపు కార్పొరేషన్ చైర్‌పర్సన్ పాలవలస యశస్వి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో రూ.15 వేల ఆర్థిక సాయం అందించడం ఎంతో శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ రామసుందర్‌రెడ్డి, రవాణా ఉపకమిషనర్ మణికుమార్, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్‌వర్మ, ఎంవీఐలు మురళీకృష్ణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీమా, ఫిట్‌నెస్ చేయించుకుంటాను

రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు అందిస్తున్న రూ.15 వేల సాయంతో తమ కుటుంబం ఎంతో ఆనందంగా ఉంది. ఈ నగదుతో ఆటోకి బీమా, ఫిట్‌నెస్, పొల్యూషన్ సర్టిఫికెట్ చేయించుకుంటే ఏడాది పాటు ఎటువంటి ఒత్తిడి లేకుండా రోడ్డుపై ఆటోను నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటాను. ఈ పథకంతో ఆటో కార్మికులకు ఎంతో మేలు.

– గోవిందరావు, ఆటోడ్రైవర్, తాడివాడ, డెంకాడ మండలం

సీఎంకు ధన్యవాదాలు

రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల సంక్షేమానికి అందిస్తున్న రూ.15 వేల ఆర్థికసాయం మరువలేనిది. ఈ సాయంతో తాము ఎంతో ఆనందంగా ఉన్నాం. ఆటోకార్మికుల జీవనోపాధికి ఈ సాయం ఎంతో దాహోదపడుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు.

– శ్రీనివాసరావు, ఆటోడ్రైవర్, విజయనగరం

ఆటో బాగుచేసుకుంటాను

కొన్నేళ్లుగా ఆటో తోలుతూ ఉపాధి పొందుతున్నాను. రోజుకు డీజిల్‌ఖర్చులు పోనూ రూ.600 నుంచి రూ.800 గిట్టుబాటు అయ్యేది. మహిళలు ఫ్రీబస్‌లో వెళ్తుండడంతో రోజుకు రూ.500కు మించి రావడం లేదు. కుటుంబ జీవనం కష్టంగా మారింది. ఆటోకు చిన్నచిన్న మరమ్మతులు కూడా చేయించలేకపోతున్నాను. ఈ సమయంలో రూ.15 వేలు ఇవ్వడం కొండంత అండగా భావిస్తున్నాను. ఈ డబ్బులతో ఆటో బాగుచేసుకుంటాను. టైర్లు కొత్తవి కొనుక్కుంటాను.

కాళ్ల శంకరావు, ఆటోడ్రైవర్, గంగచోళ్లపెంట, గజపతినగరం మండలం

# ఆటోడ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

**నమస్తే హైదరాబాద్ :** :ఆటోడ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం స్థానిక సత్యవరం జంక్షన్ వద్ద ఆటోడ్రైవర్ల సేవలో కార్య క్రమాన్ని ఆయన ప్రారంభించారు. సత్యవరం జంక్షన్ నుంచి ఆర్అండ్‌బీ అతిథి గృహం వరకు ఆటో నడిపి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు, ట్యాక్సీ, క్యాబ్‌లు నడిపే వారికి వాహనాలపై గ్రీన్ ట్యాక్స్ తగించడంతో పాటు ఏడాదికి రూ.15వేల ఆర్థిక సాయం అందిస్తోంద న్నారు. నియోజవర్గంలో 1,578 మందికి ఈ పథకంలో ఆర్థిక చేయూతనిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొందరి, కూరాకుల కార్పొరేషన్ చైర్మన్ దామోదర నర్సింహులు, కాళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పోగోటి ఉమామహేశ్వరి, సారవకోట ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాధి కల్పనతో పేదరిక నిర్మూలన..

: ఉపా ధి కల్పనతోనే పేదరిక నిర్మూలన సాధ్యపడుతుందని ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నా రు. శనివారం ఆమదాలవలసలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం గా కొందరు ఆటో డ్రైవర్లను శాలువలతో సత్కరించా రు. అనంతరం ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సి పాలిటీ పరిధిలో ఉన్న 1813 మంది ఆటో డ్రైవర్లకు ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతోందని తెలిపారు. నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు సీఎం చంద్ర బాబునాయుడును ఒప్పిస్తే కొంతమంది వైసీపీ నాయకులు విష ప్రచారం చేస్తున్నారని రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినని గీతా విద్యాసాగర్, టీడీపీ నాయకులు మొదలవలస రమేష్, ఆనెపు రామకృష్ణ, బోర గోవిందరావు, డాక్టర చాపర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి పెద్దపీట.. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శనివారం మధ్యాహ్నం స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ రానున్న మూడున్నరేళ్ల కాలంలో ప్రజలు ఎన్నడూ లేని అభి వృద్ధి ఫలితాలు అందుకో బోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులకు చెక్కును అందించారు. కార్యక్రమం లో ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు, టీడీపీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వర రావుయాదవ్, ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాస్, పీసీఎంఏ ప్రధాన కార్యదర్శి టంకాల రవిశంకర్‌గుప్తా, ఆటో కార్మిక సంఘ గౌరవ అధ్యక్షుడు దువ్వాడ శ్రీకాంత్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గాలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరినీ ఆదుకోవడమే ధ్యేయం..

పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక జడ్పీ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంబించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల సంక్షే మం దిశగా ప్రభుత్వం పెద్ద అడు గు వేసిందని తెలిపారు. అనంత రం జడ్పీ హైస్కూల్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. డీసీఎం ఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, ము ప్పిడి సురేష్, లంక శ్యామలరావు, కొమరాపు రవి, బెండు మల్లేశ్వర రావు, పిసిని జగన్నాథంనాయుడు, రౌతు శ్రీనివాసరావు, వడ్డాది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల ఆనందమే లక్ష్యం..ఆటో డ్రైవ ర్లలో ఆనందం నింపడమే ప్రభుత్వ లక్ష్యమని విప్, ఎమ్మెల్యే బి.అశోక్ అన్నారు. నియోజకవర్గంలో గల 1083 మంది ఆటోవాలాల



బ్యాంక్ ఖాతాల్లో రూ.15వే లు చొప్పున జమ చేసినట్టు తెలిపారు. లొద్దపుట్టి ధన రాజ తులసమ్మతల్లి అమ్మవారి గుడి వద్ద శనివారం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారం భించారు. 100 ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట వెంటనే అమలు చేసి ఆటో వాలాలకు అండగా నిలిచారని అన్నారు. ఈమేరకు ఆటో డ్రైవర్లకు చెక్కును అంద జేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి దాసరి రాజు, టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్య దర్శులు పత్రి తివిటయ్య, ఎన్.కోటి, మాజీ ఎంపీపీ ఢిల్లీరావు, కాళ్ల ధర్మారావు, కొండా శంకర్‌రెడ్డి, కౌన్సిలర్ కాళ్ల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.ఆటోడ్రైవర్లకు దసరా నజరానా.. ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం దసరా నజరానా అంది ంచిందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని వర్చువల్ పద్ధతిలో ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో మొత్తం 1462 మంది ఆటోడ్రైవర్లకు ఆర్థిక సాయం అందిందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే తనయుడు మామిడి సాయిగణేష్ ఆధ్వర్యం లో ఆటోలతో భారీ ర్యాలీ నిర్వ హించారు.

దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్:–ఈరోజు, రేపు:–తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన గాలులు గంటకు 30 –40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.ఎల్లుండి:–తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 30– 40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.రాయలసీమ:–ఈరోజు:–తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన గాలులు గంటకు 30 –40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. రేపు:–తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది.

# అత్యంత వైభవంగా జరిగిన గార్ని షరీఫ్ జండా ఊరేగింపు కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్ :** :వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ పరిధిలోని విజయనగర్ కాలనీలో గార్ని షరీఫ్ పండుగను అత్యంత వైభవంగా జరిగింది. మహమ్మద్ ప్రవక్త శిష్యులైన మహబూబ్ సుభాని జెండాను విద్యుత్ దీపాలతో మేళ తాళాలతో అంగరంగ వైభవంగా రామానగర్ వీధుల్లో ఊరేగింపుగా పిల్లలు పెద్దలు అందరూ కలసి అత్యంత భక్తి శ్రద్ధలతో కలియతిరిగారు. ముఖ్యంగా గ్రామ వీధుల్లో మహిళలు మహబూబ్ సుభాని జెండాను గౌరవిస్తూ ఫాతిహాలు సమర్పించుకొని ఆ మాబు సుభాని కృపకు పాత్రులైనారు. ఈ సందర్భంగా మత పెద్ద అయినటువంటి మొగల్ అన్వర్ బేగ్ మాట్లాడుతూ ఈ గార్మి షరీఫ్ అనే సంప్రదాయ పండుగను కొన్ని శతాబ్దాలుగా ముస్లింలు జరుపుకుంటూ ఉన్నారు అని అలాగే రామానగర్ లో కూడా కొన్ని దశాబ్దాలు నుంచి ఈ సంప్రదాయం కొనసాగుతుందని ఈ గార్మి షరీఫ్ పండగను ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా, ఆనందంగా పిల్లలు, పెద్దలు జరుపుకుంటారని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మహబూబ్ సుభాని జెండాను ఊరేగింపు కార్యక్రమం నిర్వహించాము అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ కరీముల్లా, షేక్ రహమతుల్లా, మొగల్ మౌలానా బేగ్, షేక్ బుజ్జి, షేక్ రహీం (చుక్క), భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అండగా



**నమస్తే హైదరాబాద్ :** గిద్దలూరు టౌన్, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆటోడ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం సందర్భంగా ఆయన ఆటో డ్రైవర్లతో కలిసి ఆటోనడిపారు. ఆటోల భారీ ర్యాలీ నిర్వహించగా పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి కుమ్మరాంకట్ట, రైల్వేస్టేషన్, రాచర్లగేటు సెంటర్ నుంచి మార్కెట్‌యార్డు వరకు కొనసాగింది. ర్యాలీ ముందు భాగంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆటో నడుపుతూ వెళ్లారు. అనంతరం మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అశోక్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనలో ఆటోడ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు ప్రజాప్రభుత్వం వారి రుణభారం తగ్గించే దిశగా అండగా ఉండేలా పథకం అమలు చేసిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాన్ ముందుకు సాగుతున్నారన్నారు. అర్హులైన ఆటో డ్రైవర్లకు ఒకొక్కరికీ రూ.15వేల చొప్పున ఆర్థిక సాయం అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ నియోజకవర్గంలో 1211 మంది ఆటో డ్రైవర్లకు రూ.1,81,65,000 వారి ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. వీరిలో ఎక్కువ మంది బీసీలు, ఎస్సీలు ఉన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆటోడ్రైవర్లకు ఆయన రూ.1.81కోట్ల చెక్కును అందచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకట శివరామిరెడ్డి, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ మాధవరావు, మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాలీశ్వరయ్య, రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కటికె యోగానంద్, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ డైరెక్టర్ గోన చెన్నకేశవులు, పట్టణ పార్టీ అధ్యక్షులు సయ్యద్ షానేషావలి, మండలపార్టీ అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి, జనసేన నాయకులు లంకా నరసింహారావు, బీజేపీ నాయకులు పిడతల రమేషరెడ్డి, నాయకులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సే లక్ష్యం : ఎమ్మెల్యే కందుల

మార్కాపురం రూరల్ : ఆటో డ్రైవర్‌లకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి మార్కెట్ యార్డు వరకు ఆటో డ్రైవర్‌లతో కలిసి శనివారం భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల ఆటో నడిపి ఉత్సాహపరిచారు. అనంతరం మార్కెట్ యార్డులో ఆటో డ్రైవర్‌ల సేవలో పథక ప్రారంభ సభలో ఆయన మాట్లాడారు. అన్నివర్గాల ప్రజల శ్రేయస్సు కోసం చంద్రబాబు పరితపిస్తున్నారన్నారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని, ఖజానాను వైసీపీ పాలకులు గుల్ల చేశారరని కందుల ధ్వజమెత్తారు. అప్పుల ఆంధ్రాను గాడిలో పెట్టడంతో పాటు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని చంద్రబాబు పరుగుపెట్టిస్తున్నారని అన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయి ప్రజలు సంతోషంగా ఉన్నారని కందుల అన్నారు. నియోజకవర్గంలో 1831 మంది ఆటో, రిక్షా, క్యాబ్ డ్రైవర్‌లకు రూ.2కోట్ల 74లక్షల 65వేల చెక్కును లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఆర్టీవో శ్రీచందన, తహసీల్దార్ చిరంజీవి, ఎంవీఐ మాధవరావు, జనసేన నియోజక వర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, మార్కెట్ యార్డు చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, మండల పార్టీ అధ్యక్షుడు కాకర్ల శ్రీనివాసులు, బీజేపీ నాయకుడు పీవీ క్రిష్ణారావు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సేవకు 151మంది ఎంపిక

రాచర్ల : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఆటో డ్రైవర్ల సేవ పథకానికి మండలం నుంచి 151మంది ఆటోవాలాలు ఎంపికైనట్లు ఎంపీడీవో ఎస్.వెంకటరామిరెడ్డి తెలిపారు. మండలం నుంచి దాదాపు 168మంది ఆటో డ్రైవర్లు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోగా 151 మంది ఎంపికైనట్లు తెలిపారు. ఆకవీడు -1 26, ఆకవీడు -2 3, చోళ్లవీడు 10, చిన్నగానిపల్లి 4, జేపిచెరువు 3, గౌతవరం, అనుములపల్లి 11, రాచర్ల-1 16, రాచర్ల-2 6, అనుములవీడు 27, సోమిదేవిపల్లి 10, గుడిమెట్ట, ఒద్దులవాగుపల్లి 11, ఎడవల్లి 3, సత్యవోలు 21మంది ఎంపికైనట్లు ఆయన తెలిపారు. 17మంది దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి.

ఎర్రగొండపాలెం : ప్రతి పేద కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. ఆటో డ్రైవర్లకు అండగా ఉండేలా శనివారం రూ.15వేలు జమ చేసిన సందర్భంగా శనివారం ర్యాలీని ప్రారంభించి అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడారు. ఎన్నికల హామీలో లేనప్పటికీ ఆటోవాలాలకు అండగా ఉండాలన్న ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో ఆటోడ్రైవర్ల సేవా పథకం కింద 1073 మంది ఆటో డ్రైవర్ల రూ.1,60,95000 జమ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఐదు మండలాల టీడీపీ అధ్యక్షులు, నియోజకవర్గ టీడీపీ నాయకులు, నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లు ఆటోలతో ర్యాలీలో పాల్గొని ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషి: పెమ్మసాని



**నమస్తే హైదరాబాద్ :** ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఉద్ఘాటించారు. ఆటో డ్రైవర్ ఒక కుటుంబాన్ని ఏ విధంగా సురక్షితంగా ఇంటికి చేరుస్తారో.. అలాగే సీఎం చంద్రబాబు ఏపీని కూడా సురక్షితంగా ఉంచుతున్నారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్, పలు కార్పొరేషన్ చైర్మన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో రూ.10 వేలు ఇచ్చారు కానీ రోడ్లు గుంతలమయంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వం ఇచ్చే రూ.10 వేలు ఆటో రిపేర్‌కి సరిపోయేవని తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు ఆర్టీవో అధికారులు ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏపీ బడ్జెట్‌లో రూ. 60 వేల కోట్లు సంక్షేమ పథకాలకు తమ ప్రభుత్వం కేటాయిస్తోందని ఉద్ఘాటించారు. గుంటూరు నగరంలో బ్రిడ్జి నిర్మాణాలు జరుగుతున్నాయని.. ట్రాఫిక్ ఇబ్బందులు రానున్న రోజుల్లో ఉండవని వెల్లడించారు. ఆటో డ్రైవర్లకి కొన్ని ప్రాంతాల్లో విశ్రాంతి గదులు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ఇన్సూరెన్స్ కట్టాలని కోరారు. గత జగన్ ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం మధ్య వ్యత్యాసం గుర్తించాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆటోసోదరులకు పండుగ వాతావరణం తీసుకువచ్చారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఉద్ఘాటించారు. ఆటోడ్రైవర్ల సేవలో పథకంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆటోడ్రైవర్ల కష్టాలని చూసి ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం అమలు సమయంలోనే ఆటో కార్మికులను ఆదుకునే పథకం తెస్తామని సీఎం చంద్రబాబు చెప్పారని.. అనుకున్న విధంగానే అమలు చేశారని నొక్కిచెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకి రూ.10వేలు ఇచ్చి చలానా రూపంలో నడ్డి విరిచిందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం రూ.15వేలు ఇచ్చిందని.... ఆర్టీసీని ప్రక్షాళన చేస్తున్నామని వివరించారు. కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అండగా ఉంటుంది: సీఎం చంద్రబాబు



**నమస్తే హైదరాబాద్ :** 2024 ఎన్నికలు తన చరిత్రలో ఎప్పుడూ చూడలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ ద్వారా దేశంలో ఎక్కడా ఇవ్వనన్ని సంక్షేమ పథకాలు ఇచ్చిన రాష్ట్రం ఏపీ అని ఉద్ఘాటించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు సీఎం చంద్రబాబు. సెల్‌ఫోన్లు చూసుకొండి డబ్బులు వచ్చాయా.. చూసుకున్నారా.. కన్ఫర్మేషన్ మెసేజేలు అందుకున్నారా.. అని సీఎం ఆటో డ్రైవర్‌లని అడిగారు. అవును రూ.15 వేలు వచ్చాయని ఆటోడ్రైవర్‌లు సీఎంకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి నారా లోకేష్‌లు, కూటమి నేతలు, ఆటో డ్రైవర్లు భారీగా పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. అవినీతి లేకుండా పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్ల ఖాతాల్లో రూ.15 వేలు చొప్పున జమ చేస్తున్నామని ప్రకటించారు. వైసీపీ హయాంలో ఆటో డ్రైవర్లు ఎంతో ఇబ్బంది పడ్డారని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి వచ్చేనాటికి వ్యవస్థలన్నీ అగమ్యగోచరమని తెలిపారు సీఎం చంద్రబాబు.ఒక్కో వ్యవస్థను చక్కబెడుతూ పాలనను గాడిలో పెడుతున్నామని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చాకే రోడ్లు బాగుచేశామని వివరించారు. స్త్రీశక్తికి ముందే ఆటో డ్రైవర్ల గురించి ఆలోచించామని తెలిపారు. ఆటో డ్రైవర్లకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మాటిచ్చారు. పేదల ఆరోగ్యం కాపాడే బాధ్యత తీసుకుంటామని వెల్లడించారు. యునివర్సిల్ హెల్త్ ఇన్సూరెన్స్‌తో అందరినీ ఆదుకుంటామని తెలిపారు. రూ.25 లక్షల వరకు హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఉద్ఘాటించారు. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చామని నొక్కిచెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 750 సేవలు నేరుగా అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఓజీ సినిమా చూశారు.. దసరా పండుగ చేసుకున్నారు. విజయవాడ ఫెస్టివల్ చాలా బాగా జరిగింది. ఈరోజు ఆటో డ్రైవర్‌ల పండుగలో ఉన్నాం. ఆయుధ పూజ తరహాలో వాహన పూజ చేశారు. ఆటో డ్రైవర్‌లు పేమెంట్లు అన్ని సెల్‌ఫోన్ ద్వారానే చేస్తున్నారు. ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేదు.. చెప్పిన రోజు చెప్పినట్లుగా పనిచేసే ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం. ఆటోడ్రైవర్లకు ఎన్నో కష్టాలు ఉన్నాయి... రోడ్లు అన్ని అధ్వానంగా ఉన్నాయి. నేను, పవన్ కల్యాణ్ , బీజేపీ కలిసి ఎన్డీఏ కూటమిని గెలిపించాలని పిలుపు ఇచ్చాం. 94శాతం స్ట్రైయిక్ రేటు వచ్చింది. రానున్న రోజుల్లో ఈ స్ట్రైయిక్ రేటు పెరగాలి. 16 నెలల క్రితం అంతా అగమ్య గోచరం. రాత్రి, పగలు ఆలోచించాం. ఏపీని కాపాడటానికి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వచ్చాం. చరిత్రలో ఎప్పుడైనా ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చూశారా. 175 నియోజకవర్గాలల్లో ఆటో డ్రైవర్‌ల పండుగ జరుగుతోంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## దసరా కానుకగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం..



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాజమండ్రి కంబాల చెరువు చిరంజీవి బస్టాండ్ దగ్గర ఆటో డ్రైవర్లతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి మంత్రి నిమ్మల రామానాయుడు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్లు చేపట్టిన ర్యాలీలో మంత్రి కూడా ఆటో నడిపారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం దసరా కానుకగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఇచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేలు అందిస్తున్నామని చెప్పారు. అర్హులైన డ్రైవర్లందరికీ ఏడాదికి 15వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.90 లక్షల మంది డ్రైవర్ల ఖాతాల్లో నేరుగా రూ. 436 కోట్లు జమ అయ్యాయి. గత వైసీపీ ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇస్తే, కూటమి ప్రభుత్వం 50 శాతం పెంచి రూ.15 వేలు అందిస్తోందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.1,000 కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసిందని చెప్పారు. పాతవాహనాలపై గత ప్రభుత్వంలో 20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్‌ను కుదించి, రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు కూటమి ప్రభుత్వం ప్రయోజనం చేకూర్చిందని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో 11,915 మంది వాహనదారులకు గానూ రూ 17.87 కోట్లు అందిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.




ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహరెడ్డి ఆటోడ్రైవింగ్ చేసుకుంటూ ఆటోడ్రైవర్లతో కలసి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సన్నివేశం ఆటోడ్రైవర్లలో మరింత జోష్ నిం పింది. ఆటో డ్రైవర్లు ఒక్కొక్కరిగా వచ్చి ఎమ్మెల్యేకు కరచాలన చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఆటో డ్రైవర్లకు అండగా ఉంటాం

## ఇంద్రకీలాద్రికి తరలివస్తున్న భవానీలు..



**నమస్తే హైదరాబాద్ :** : విజయవాడ, అక్టోబర్ 4: ప్రసిద్ధి పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిసాయి. అయినప్పటికీ భవానీ భక్తుల రద్దీ ఇంకా ఉంది. భవానీల తాకిడి అధికంగా ఉండటంతో కొండపైకి ఏ వాహనాన్ని పోలీసులు అనుమితించడం లేదు. వీఎంసీ వద్ద హోల్డింగ్ పాయింట్లు చేసి భక్తులను నిలిపి కొంత కొంత మందిగా వదులుతున్నారు. గేటు తీయగానే పరిగెత్తుకుంటూ వస్తున్నారు భవానీలు. ఊహించని రీతిలో భవానీ భక్తులు అమ్మ ఆలయానికి తరలివస్తున్నారు. ఆదివారం కావడంతో తండోపతండాలుగా భవానీలు ఇంద్రకీలాద్రికి వస్తున్నారు. జై దుర్గా జై జై దుర్గా నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. ఉత్సవాలు విజయవంతంగా ముగియడంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వన్ టౌన్ సీపీ గురు ప్రకాష్ మాట్లాడుతూ.. 11 రోజుల పాటు దసరా నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరిగాయన్నారు. నవరాత్రి ఉత్సవాలు ఆఖరి రోజు అమ్మవారి పుట్టిల్లుగా భావించి పోలీస్ స్టేషన్‌కు రావడం ఆనవాయితీ అని తెలిపారు. అమ్మవారికి జరిపించవలసిన పూజా కార్యక్రమాలు జరిపించి తిరిగి అమ్మవారిని ఎద స్థానానికి పంపించేస్తామని చెప్పారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సీపీగా పని చేయడం తన పూర్వజన్మ సుకృతమని.. ఎంతో అదృష్టం చేసుకుంటే గాని ఇలాంటి భాగ్యం ఎవరికో గాని దక్కదని చెప్పారు. అమ్మవారిని తమ పోలీస్ స్టేషన్‌లో ప్రతిష్టాపన చేసి పూర్ణాహుతితో ఈ కార్యక్రమాన్ని ఈరోజు ముగించామన్నారు. 15 రోజుల పాటు 4500 మంది పోలీసులు నిర్విఘ్నంగా విధులు నిర్వహించారన్నారు. వీకెండ్స్ కావడంతో భవానిలో తాకిడి ఎక్కువగా ఉండడంతో 4500 మంది పోలీసులు మరో మూడు రోజులు పాటు విధులు నిర్వహించనున్నారని సీఏ గురు ప్రకాష్ పేర్కొన్నారు.

## ఆర్థిక ఒడిదొడుకుల్లోనూ హామీల అమలు

**నమస్తే హైదరాబాద్ :** :ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలుచేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శనివారం స్థానిక అమరావతి ప్రాంగణంలో ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ముందుగా సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ ఆటో డ్రైవర్లను ఆదుకుంటున్నట్టు చెప్పారు. నియోజకవర్గంలో 1136మందికి రూ1,70,40,000 నగదు ఆటో డ్రైవర్ల ఖాతాల్లో జమైనట్లు చెప్పారు. ప్రతి ఆటోడ్రైవర్ ఖాతలో నేరుగా రూ.15 వేలు నగదు జమ చేసి ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారన్నారు. ఇది ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చిన మరోహామీ అని చెప్పారు. ఇది ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న బాధ్యతను తెలిపే నిదర్శనంగా భావించాలన్నారు. ప్రభుత్వం అందించిన ఈసహాయాన్ని ప్రతి ఆటోడ్రైవర్ తమ కుటుంబ అబివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, డీఎల్‌డీవో శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఆటోడ్రైవర్లకు నేరుగా వారి ఖాతాల్లో నగదు జమ కావటంతో వారి ఆనందానికి అవదులు దాటాయి. పెద్దఎత్తున ఆటోలతో ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. ఆటోలకు జెండాలు కట్టి సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్‌కల్యాణ్‌ను కీర్తిస్తూ నినాదాలు చేశారు.

# సినిమా



## ఈ కుర్రాడిని గుర్తు పట్టారా? ఒకప్పుడు వందల కోట్ల ఆస్తులున్న టాలీవుడ్ హీరో

పై ఫొటోలో ఉన్నదెవరో గుర్తు పట్టారా? ఈ కుర్రాడు ఒకప్పుడు టాలీవుడ్ హ్యాండ్సమ్ హీరో. తన నటనతో ఎంతో మంది అమ్మాయిల మనసులను కొల్లగొట్టేశాడు. స్టార్ డైరెక్టర్ అండ్ ప్రొడ్యూసర్ వారసుడిగా సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు. కెరీర్ ప్రారంభంలో పెద్దగా అవకాశాలు రాకపోయినా ఆ తర్వాత హీరోగా స్థిరపడిపోయాడు. కథానాయకుడిగా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించాడు. ప్రధానంగా ప్రేమ కథా చిత్రాలు, కుటుంబ కథా చిత్రాలతో అమ్మాయిలకు, ఫ్యామిలీ ఆడియన్స్ కు ఫేవరెట్ నటుడిగా మారిపోయాడు. తెలుగు నాట శోభన్ బాబు తర్వాత ఆ రేంజ్ లో ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకున్న హీరో ఇతనే. అయితే ఎన్నో సినిమాలు చేసి కోట్లాది ఆస్తులు కూడ బెట్టాడీ హ్యాండ్సమ్ హీరో. కానీ ఉన్నట్లుండి డౌన్ అయిపోయాడు. చేసిన సినిమాలు వరుసగా పరాజయం పాలయ్యాయి. దీనికి తోడు వ్యక్తిగత జీవితంలోనూ కొన్ని ఒడిదొడుకులు ఎదుర్కొన్నాడు. ఫలితంగా కోట్లాది ఆస్తులు ఇట్టే కరిగిపోయాయి. అయితే గోడకు కొట్టిన బంతిలా మళ్లీ ఇండస్ట్రీలోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. విలన్ గా నూ, సపోర్టింగ్ ఆర్టిస్టుగా, ఇప్పుడు బుల్లితెర యాంకర్ గానూ సత్తా చాటుతున్నాడు. ప్రస్తుతం టాలీవుడ్ లో బిజీగా ఉంటోన్న ఆర్టిస్టుల్లో ఆయన కూడా ఒకరు. ఇంతకీ పై ఫొటోలో ఉన్నదెవరో గుర్తు పట్టారా? ఆయన మరెవరో కాదు జగ్గూ భాయ్ అలియాస్ జగపతి బాబు.సుమారు 63 ఏళ్ల జగపతి బాబు ఇప్పుడు తీరిక లేని షూటింగులతో బిజి బిజీగా గడుపుతున్నారు. ఈ ఏడాది జగ్గు భాయ్ నటించిన మూడు సినిమాలు ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ఇప్పటికీ థియేటర్లలో కలెక్షన్ల వర్షం కురిపిస్తోన్న మిరాయ్ లో జగ్గూ భాయ్ ఒక కీలక పాత్ర పోషించాడు. అలాగే అనుష్క ఘాటీలోనూ ఓ కీ రోల్ ప్లే చేశాడు. ఇక హిందీలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన జాట్ లోనూ మెరిశారు జగ్గూభాయ్. ప్రస్తుతం ఈ సీనియర్ నటుడి చేతిలో రామ్ చరణ్ పెద్ది లాంటి క్రేజీ ప్రాజెక్టు ఉంది.ఓవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు హోస్ట్ గా బుల్లితెర ఆడియెన్స్ ను అలరిస్తున్నాడు జగ్గూ భాయ్. ప్రస్తుతం జయంబు నిశ్చయంబురా అనే టాక్ షోకు హోస్ట్ గా వ్యవహరిస్తున్నాడీ సీనియర్ నటుడు. నాగార్జున, శ్రీలీలీ, ఆర్జీవీ, సందీప్ రెడ్డి వంగా లాంటి స్టార్ సెలబ్రిటీలు ఈ షోలో సందడి చేశారు.



## ఇలాంటి అరటి పండు అమృతంతో సమానం..!



బాగా పండిన పండ్లలో విటమిన్ సి, డోపమైన్ వంటివి కూడా అధికంగా ఉంటాయి. బాగా పండిన అరటిపండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించడంలో సహాయపడతాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడటంతోపాటు అనేక తీవ్రమైన వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయి. బాగా పండిన అరటి పండ్లలో పొటాషియం, మెగ్నిషియం స్థాయిలు అధికంగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రించడంలో ఎంతగానో తోడ్పడతాయి. అంతేకాదు గుండెను ఆరోగ్యంగా ఉంచడం%ొ% గుండె పోటు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

బాగా పండిన అరటి పండును తింటే అసిడిటీ తగ్గిపోతుంది. బాగా పండిన అరటిపండు తినడం వల్ల జీర్ణాశయ గోడలపై ఉండే మ్యూకస్ పొర రక్షించబడుతుంది. దీంతో కడుపులో మంట, గుండెల్లో మంట, అజీర్తి నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. అసిడిటీ ఉండేవారు అరటిపండ్లు తినడం వల్ల ఎంతో ఉపయోగం. బాగా పండిన అరటి పండ్లను తినడం వల్ల సాధారణ పండ్లలో కన్నా రెట్టింపు మొత్తంలో పోషకాలు లభిస్తాయి. అనేక వ్యాధులను నయం చేయడంతోపాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. బాగా పండిన అరటి పండ్లను తినడం వల్ల శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. ఈ పండ్లలో ఉండే చక్కెరలను శరీరం సులభంగా గ్రహించడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. దీంతో అరటిపండ్లు తిన్న వారు నీరసం, అలసట నుంచి వెంటనే బయట పడవచ్చు.

దోర అరటి పండ్ల కంటే బాగా పండిన అరటి పండ్లు తేలిగ్గా జీర్ణమవుతాయి. చిన్నారులు, వృద్ధులు సైతం ఇలాంటి పండ్లను సులభంగా జీర్ణం చేసుకోగలుగుతారు. దీంతో పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. బాగా పండిన అరటి పండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. ఇది మన శరీరంలో సెరొటోనిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. సెరొటోనిన్ ఒక న్యూరోట్రాన్స్‌మిటర్. ఇది మూడ్‌ను నియంత్రిస్తుంది. ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడేస్తుంది. మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. దీనివల్ల మానసికంగా ఉల్లాసంగా, ఆరోగ్యంగా ఉంటారు.



## పండ్లు తినేటప్పుడు ఈ తప్పులు అస్సలు చేయొద్దు!

శరీరానికి అవసరమైన పోషకాలు అందించడంలో పండ్లు సులువైన మార్గం. పండ్లు ఎక్కువగా తీసుకుంటే గుండె జబ్బులు, పక్షవాతం, కొన్ని క్యాన్సర్ల ప్రమాదం తగ్గుతుంది. బరువు, రక్తంలో చక్కెర నియంత్రణకు కూడా సహాయపడతాయి. అయితే, పండ్లు తీసుకునే విధానం, పరిమాణం, వాటితో కలిపి ఏం తింటున్నాం అనేవి మన ఆరోగ్యంపై చాలా కీలక పాత్ర పోషిస్తాయి. పండ్లు తినేటప్పుడు ప్రజలు చేసే 9 సాధారణ పొరపాట్లు, వాటిని సరిచేసే విధానం ఇక్కడ చూద్దాం.పండ్లు తినేటప్పుడు చేయకూడని 9 పొరపాట్లు పండు బదులు రసం తాగడం: పండ్ల రసాలు తీయడం వలన వాటిలోని పీచు పదార్థం (ఫైబర్) పోతుంది. పీచు జీర్ణక్రియకు చాలా ముఖ్యం. రసం వలన చక్కెర గాఢత పెరిగి, త్వరగా గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. అందువల్ల, పండును మొత్తంగా తినాలి.

భోజనం తరువాత తియ్యటి పదార్థంగా తినడం: పండు ఏ సమయంలో తింటారనేది రక్తంలో చక్కెర స్థాయిల పైన ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా, పిండి పదార్థాలు ఎక్కువ ఉన్న భోజనం తినడానికి 20-30 నిమిషాల ముందు పండు తీసుకుంటే, అది చక్కెర పెరుగుదలన తగ్గిస్తుంది.

ఎండు పండ్ల పై ఆధారపడటం: ఎండు పండ్లలో నీరు తొలగిపోతుంది. దానివలన వాటిలో కేలరీలు ఎక్కువ ఉంటాయి. వాటిని సులభంగా అధికంగా తినే అవకాశం ఉంటుంది. ఎండు పండ్లన్ పెరుగు లేదా సలాడ్ లో అలంకరణగా, చాలా తక్కువ పరిమాణంలో మాత్రమే వాడాలి.

స్మూతీస్ లో కలపడం: పండును జ్యూస్ చేయడం కంటే స్మూతీస్ మంచిది కాదు. ఎందుకంటే స్మూతీస్ లో పండులోని కణ గోడలు విరిగిపోతాయి. పాలు లేదా తేనె కలపడం వలన కేలరీలు, చక్కెర పెరుగుతుంది. తప్పనిసరి అయితే, స్మూతీలో పండ్లతోపాటు కూరగాయలు, ప్రొటీన్ పౌడర్ కలపడం మంచిది.

సహజ చక్కెర సురక్షితం అనుకోవడం: మధుమేహం ఉన్నవారు పిండి పదార్థాలను లెక్కించకుండా ఎక్కువ మొత్తంలో పండ్లు తింటే, చక్కెర నియంత్రణ మరింతగా తగ్గుతుంది. పరిమాణం నియంత్రిస్తే, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లు సురక్షితమే.

పుల్లని పండ్లుతో దంతాల నిర్లక్ష్యం: పుల్లని పండ్లు లేదా పండ్ల రసాలను తరచుగా తీసుకోవడం వలన దంతాల ఎనామెల్ దెబ్బతినే అవకాశం ఉంది. పుల్లని పండ్లు తిన్న తరువాత నోటిని నీటితో కడగాలి. 30 నిమిషాల తరువాత మాత్రమే పళ్లు తోముకోవాలి.

కేలరీలు, పరిమాణం విస్మరించడం: పండ్లు పోషకాలు కలిగి ఉన్నా, కొన్నింటిలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అరటిపండు, మామిడి, అవకాడో వంటి కేలరీలు ఎక్కువ ఉన్న పండ్లను తీసుకునేటప్పుడు పరిమాణాన్ని లెక్కించాలి. తగిన సంతృప్తి కోసం ప్రొటీన్ లేదా పీచుతో కలిపి తినాలి.

రకాలు మార్చకపోవడం: వేర్వేరు పండ్లు వేర్వేరు పోషకాలు, ఫైటోకెమికల్స్ అందిస్తాయి. ఆహారంలో పండ్ల రకాలు మారుస్తూ ఉంటే, శరీరానికి అన్ని పోషకాలు అందుతాయి. సీజన్ లో సేంద్రీయంగా లభించే పండ్లను ఎంచుకోవడం మంచిది.

పండ్ల డైట్ మాత్రమే పాటించడం: ఒకే రకం ఆహారంపైన ఆధారపడే డైట్లలో ప్రొటీన్, ముఖ్యమైన కొవ్వులు, పీచు, ఇతర పోషకాలు లోపిస్తాయి. ఈ డైట్లు స్థిరంగా ఉండవు. ఒక్కోసారి అవి ప్రాణాంతకంగా కూడా మారే ప్రమాదం ఉంది. పండ్లను సమతుల్య ఆహారంలో భాగంగానే తీసుకోవాలి.

పండ్లు పీచు, విటమిన్లు, పొటాషియం, పాలీఫెనాల్స్ వంటి పోషకాలు అందిస్తాయి. ఈ అంశాలు దృష్టిలో ఉంచుకుని పండ్లు తినడం వలన అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.

## పాకిస్తాన్‌తో కీలక మ్యాచ్.. వాళ్లనే ఫాలో కావాలంటూ బీసీసీఐ సూచనలు..

హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు 2025 ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్‌ను విజయవంతంగా ప్రారంభించింది. సెప్టెంబర్ 30న శ్రీలంకను భారత్ 59 పరుగుల తేడాతో ఓడించింది. ఆ తర్వాత, అక్టోబర్ 5 ఆదివారం నాడు టీం ఇండియా తన రెండవ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో టీం ఇండియా పాకిస్థాన్‌తో తలపడనుంది. అయితే, ఈ మ్యాచ్‌కు ముందు మహిళా జట్టుకు బీసీసీఐ కొన్ని ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. బీసీసీఐ వర్గాల సమాచారం ప్రకారం, ఈ మ్యాచ్‌లో పాక్ జట్టు ఆటగాళ్లతో కరచాలనం చేయవద్దని బీసీసీఐ ఆదేశాలు జారీ చేసింది.కొన్ని రోజుల క్రితం, పురుషుల టీ20ఐ ఆసియా కప్ 2025 టోర్నమెంట్ ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో, టీమ్ ఇండియా, పాకిస్తాన్ 3 సార్లు తలపడ్డాయి. అయితే, టీమ్ ఇండియా మూడు సార్లు కూడా పాకిస్తాన్‌తో కరచాలనం చేయలేదు. ఇప్పుడు మహిళా జట్టు కూడా అదే చేయాలని కోరినట్లు చెబుతున్నారు.

అసలు ఆర్డర్ ఏమిటి?

అక్టోబర్ 5 ఆదివారం కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో టీం ఇండియా




%జం% పాకిస్తాన్ మ్యాచ్ జరగనుంది. కొలంబోకు బయలుదేరే ముందు పాకిస్తాన్‌తో కరచాలనం చేయవద్దని టీం ఇండియాకు సూచించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. టాస్ సమయంలో, మ్యాచ్ తర్వాత ఆటగాళ్లతో కరచాలనం చేయకూడదని కోరినట్లు తెలుస్తోంది. అలాగే, ఈ విషయంలో బీసీసీఐ ఆటగాళ్లకు మద్దతు ఇస్తుంది.

పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య వివాదం మరింత పెరిగింది. దీని కారణంగా, ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో ఆడకూడదని చాలామంది అభిప్రాయపడ్డారు. అయితే, ఇది బహుళజాతి పోటీ కాబట్టి, ఎటువంటి అడ్డంకులు ఉండవని క్రీడా మంత్రిత్వ శాఖ తన విధానంలో పేర్కొంది. పాకిస్తాన్‌తో ద్వైపాక్షిక సిరీస్ ఆడబోమని క్రీడా మంత్రిత్వ శాఖ కూడా స్పష్టం చేసింది.

ఆ తర్వాత, టీం ఇండియా, పాకిస్తాన్ లీగ్‌లో మొత్తం 3 సార్లు, సూపర్ 4, ఫైనల్‌లో తలపడ్డాయి. టాస్ సమయంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మూడు సందర్భాలలోనూ పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అఘాతో కరచాలనం చేయలేదు. అలాగే, టీం ఇండియా తన వైఖరిపై దృఢంగా ఉంది. మ్యాచ్ తర్వాత కూడా పాకిస్తాన్‌తో కరచాలనం చేయలేదు.

పహల్గామ్ ఉగ్రవాద దాడి..

కొన్ని నెలల క్రితం, జమ్మూ కాశ్మీర్‌లో పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదులు పహల్గామ్‌ను సందర్శించడానికి వచ్చిన అమాయక పర్యాటకులపై కాల్పులు జరిపి వారిని చంపారు. దీంతో భారత జట్టు ఆగ్రహావేశాలు చెలరేగాయి. పాకిస్తాన్‌తో ఇకపై ఎలాంటి సంబంధాలు ఉండకూడదని భారతీయులు భావించారు. అయితే, క్రీడా మంత్రిత్వ శాఖ అనుమతి కారణంగా, టీం ఇండియా పాకిస్తాన్‌తో ఆడాల్సి వచ్చింది. కరచాలనం చేయకుండా భారత ఆటగాళ్లు కూడా తమ కోపాన్ని చూపించారు. టీం ఇండియా కరచాలనం చేయని ఈ సంఘటన విస్తృతంగా చర్చించింది. కాబట్టి, అక్టోబర్ 5న జరిగే మ్యాచ్‌లో ఏమి జరుగుతుంది? క్రికెట్ ప్రపంచం దీనిపై దృష్టి పెడుతుంది.

## రోహిత్, కోహ్లీతోపాటు మరో ఇద్దరి కెరీర్ క్లోజ్.

ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు జట్టులో ఉండగా, 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న రవీంద్ర జడేజా, మహ్మద్ షమీలను వన్డే జట్టులో చేర్చలేదు. దీంతో వారి వన్డే కెరీర్ ముగిసిందా అనే ప్రశ్నలు తలెత్తాయి. అగార్కర్ జడేజాను ప్రణాళికల్లో ఉంచాడు. కానీ, షమీ కెరీర్ ఇప్పుడు ప్రమాదంలో పడింది.షమీకి ఏమైంది?

నిజానికి, షమీ చివరిసారిగా ఈ ఏడాది మార్చిలో న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో భారత్ తరపున ఆడాడు. ఆ తర్వాత, షమీ %ఖూ% 2025 సీజన్‌లో ఫామ్‌లో లేడు. దులీప్ ట్రోఫీలో, అతను 136 పరుగులకు కేవలం ఒక వికెట్ మాత్రమే పడగొట్టాడు. ఈ కారణంగా, షమీ ఫామ్‌లో లేకపోవడం వల్ల భారత వన్డే జట్టు నుంచి అతనిని తొలగించారు. షమీ దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన బౌలింగ్‌తో తిరిగి రాకపోతే, అతని వన్డే కెరీర్ ముగిసిపోవచ్చు.

షమీ భారతదేశం తరపున ఎన్ని వన్డేలు ఆడాడు?

ప్రస్తుతం 35 ఏళ్ల వయసున్న షమీ 2023 వన్డే ప్రపంచ కప్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. అయితే, చీలమండ, మోకాలి గాయాలు అతన్ని దాదాపు ఒక సంవత్సరం పాటు క్రికెట్‌కు దూరంగా ఉంచాయి. షమీ ఇప్పుడు భారతదేశం తరపున 108 వన్డేల్లో 206 వికెట్లు పడగొట్టాడు.

రవీంద్ర జడేజాను ఎందుకు చేర్చలేదు?

రవీంద్ర జడేజా గురించి మాట్లాడితే, ఆయన టీ20 క్రికెట్ నుంచి రిటైర్ అయ్యారు. అయితే, టెస్ట్ క్రికెట్‌లో బ్యాట్, బాల్ రెండింటిలోనూ ఆయన అద్భుతంగా రాణిస్తున్నారు. అయినప్పటికీ, జడేజాను భారత వన్డే జట్టుకు ఎంపిక చేయలేదు. దీని వెనుక గల కారణాన్ని వివరిస్తూ, అజిత్ అగార్కర్ తాను చాలా మంచి ఎడమచేతి వాటం స్పిన్నర్ అని అన్నారు. “ఆస్ట్రేలియా పర్యటనలో ఇప్పటికే అక్షర్ పటేల్ ఉన్నాడు. కాబట్టి ఎక్కువ మంది ఎడమచేతి వాటం స్పిన్నర్ల అవసరం లేదు. అందుకే ఆయనను ఎంపిక చేయలేదు, కానీ ఆయన మా పథకంలోనే ఉన్నాడు” అని తెలిపాడు.

రవీంద్ర జడేజా వన్డే కెరీర్..

36 ఏళ్ల జడేజా భారతదేశపు టాప్ ఆల్ రౌండర్లలో ఒకరు. అతను భారతదేశం తరపున 204 వన్డేల్లో 231 వికెట్లు పడగొట్టాడు. 2,806 పరుగులు చేశాడు. అతను వన్డేల్లో 13 యాభైకి పైగా స్కోర్లు కూడా చేశాడు. రోహిత్, కోహ్లీతో పాటు, జడేజా 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడిన తర్వాత రిటైర్ కావాలని కోరుకుంటున్నాడు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..